# ఈ నెల 16,17న వైద్య విద్యపై అవగాహన సదస్సు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఈనెల 16,17వ తేదీలలో వైద్య విద్య పట్ల ప్రజలలో, విద్యార్థులలో అవగాహన కల్పించడానికి వైద్య విద్య ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ మెడికల్ కాలేజ్ విద్యార్థులు సత్యచరణ్, సాత్విక్,తాజుద్దీన్‌లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వైద్య విద్యలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులు, ఈరోజులలో సంభవిస్తున్న అనేక రకాలైన వ్యాధులు, అ వ్యాధుల నిర్మూలనపై ప్రజలలో, విద్యార్థులలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మెడికల్ కాలేజీలో ఏర్పాటు చేయనున్న మెడికల్ ప్రదర్శనలో మానవ శరీరంలోని ముఖ్యమైన అవయవాలు వాటి విధులు, మానవ అవయవ వ్యవస్థ యొక్క నిర్మితులు తదితర అంశాలలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మొదటి సారిగా సిద్దిపేట ప్రభుత్వవైద్య కళాశాలలో నిర్వహించే అవగాహన సదస్సుకు మంత్రి హరీష్‌రావు హాజరవుతున్నట్లు తెలిపారు. సదస్సుకు పట్టణ పరిసర ప్రాంత ప్రజలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య విద్య ప్రదర్శనను విజయవంతం చేయాలన్నారు.




## వజ్రోత్సవాల ఏర్పాట్ల పరిశీలన


బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు ఈనెల 16,17,18వ తేదీలలో మూడు రోజుల పాటు నిర్వహించే తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను జయప్రదం చేయాలని మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో జరిగే బహిరంగ సభ పనులను మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, ఏసీపీ చల్లా దేవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సులు బుధవారం పరిశీలించారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.


తహసీల్దార్ కార్యాలయం ముందు రైతులు నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

## భూమిని కబ్జా చేస్తున్నారంటూ మహిళా రైతుల నిరసన

**జిన్నారం,సెప్టెంబరు 14,ప్రభాతవార్త:** తమ భూములు కబ్జా చేసుకుం టూ అమ్ముకుంటున్నారని మండలంలోని ఊట్ల గ్రామ రైతులు బుధవారం తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలోని 619, 376, 490, 826, 617 సర్వే నంబరులో గల తమ భూములను కొందరు అక్రమార్కులు కబ్జా చేసుకుంటున్నారని ఆరోపిస్తూ తహసీల్దార్‌కు రైతులు వినతి పత్రం అందచేశారు. తమకు న్యాయం చేయాలని రైతులు తహసీల్దార్‌కు వినతి చేయగా స్పందిం చిన తహసీల్దార్ ఆర్‌ఐతో విచారణ చేయించి సర్వేయర్‌తో గురువారం సర్వే చేయించి తగు చర్యలు తీసుకుంటానని హామి చేయడంతో రైతులు తమ నిరసనకు స్వస్తి పలికారు. కార్యక్రమంలోఊట్ల మత్స్యశాఖ అధ్యక్షులు సుంకర బోయిన మహేష్, అన్నారం నాగయ్య, వీర బోయిన సాయి, రైతులు గంట లక్ష్మి, చాకలి సర్వమ్మ, చిరుమణి రాజమణి, నగరం లక్ష్మి, చిదురుప సత్యమ్మ, మేకల పెంటమ్మ, సిద్దుల భాగ్యమ్మ, కొర్లకుంటా బాలమ్మ, వనం శామల, జింకల లలిత, మంగ లి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల కాపరులతోపాటు గొర్రెలను కాపాడిన అధికారులు


గొర్రెల కాపరులను, గొర్రెలను బయటకు తీసుకువస్తున్న దృశ్యం

**కొల్చారం, సెప్టెంబర్14 ప్రభాతవార్త:** నాలుగు రోజుల క్రితం మంజీరా ప్రవాహం మధ్యలో చిక్కుకుపోయిన మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఆరుగురు గొర్రెల కాపరులను, 2 వేల గొర్రెలను జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఆదేశాల మేరకు సింగూరు ప్రాజెక్టు గేట్లను మూసివేసి బుధవారం నీటి ప్రవాహం తగ్గడంతో స్థానిక ఎస్‌ఐ శ్రీనివాస్‌గౌడ్, జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రె కాపరులను, గొర్రెలను కిష్టాపూర్ ప్రైవేట్ బ్రిడ్జి నుండి బయటకు తీసుకువచ్చినట్లు కొల్చారం ఎస్‌ఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మంజీరా పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సింగూరు నుండి 13 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారని, రైతులు, గొర్రెలు, పశువుల కాపర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మంజీరా పరివాహక ప్రాంతాలకు వెళ్లకూడదని సూచించారు. ఇంతకుముందు జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఆదేశాల మేరకు వారికి పోలీస్ శాఖ తరపున బియ్యం, ఇతర వంట సామాగ్రిని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే సాధారణ ప్రసవాలు


మర్కుక్ ప్రభుత్వాసుపత్రిలో కెసిఆర్ కిట్ అందజేస్తున్న దృశ్యం

**మర్కుక్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):** ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే సాధారణ ప్రసవాలు సురక్షితంగా జరుగుతాయని ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రంలు అన్నారు. మండలకేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో బుధవారం పాములపర్తి గ్రామానికి చెందిన రేణుక, ఇటిక్యాలకు చెందిన కళ్యాణిలు ఇద్దరు ఆడబిడ్డలకు జన్మనిచ్చారు. ఈ సందర్భంగా వారికి ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రీధర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మెరుగు శ్రీనివాస్‌లతో కలిసి కెసిఆర్ కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 రోజుల క్రితం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డెలివరీలు ప్రారంభించారని, నేటికి సాధారణ ప్రసవాలు మూడు జరిగాయని, ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు. మండల పరిధిలోని ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే సురక్షిత ప్రసవాలు జరగడంతో పాటు కెసిఆర్ కిట్, ఆడబిడ్డకు రూ.13వేలు, మగ బిడ్డకు రూ.12వేలు కెసిఆర్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. హెడ్ నర్సు గీత, మారి, సిహెచ్‌ఓ రవీందర్, ఏఎన్ఎం, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మోటారు సైకిల్‌ను ఢీ కొన్న లారీ

### ఒకరు మృతి.. ముగ్గురికి గాయాలు

**పటాన్‌చెరువు, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** రోడ్డు దాటుతన్న వ్యక్తిని లారీ ఢీకొన్న సంఘటనలో ఓ యువకుడు మృతి చెందిగా ముగ్గురు గాయాలకు గురైన సంఘటన బుధవారం తెల్లవారు జాము పటాన్‌చెరువు బస్టాండు ముందు చోటు చేసుకుంది. పోలీసులు కథనం ప్రకారం...పట్టణానికి చెందిన మెట్టు నాగరాజు (29) పట్టణంలో మల్లికార్జున బ్యాంగల్ స్టోర్‌ను నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మంగళవారం రాత్రికి పట్టణంలో నిర్వహించిన వినాయక నిమజ్జన కార్యక్రమంలో తన స్నేహితులైన మోహన్, నితిన్‌కుమార్, కృష్ణ యాదవ్‌లతో కలిసి పాల్గొని నిమర్జంన అయ్యాక టీ తాగేందుకు స్నేహితులతో కలిసి స్కూటీపై గోకుల్ నగర్ కాలనీ నుంచి పట్టణంలోని బస్టాండు ముందు యూటర్న్ తీసుకుంటుండగా అదే సమయంలో లింగంపల్లి నుంచి సంగారెడ్డి వైపు వెళుతున్న అశోక్ లీలాండ్‌లారీ స్కూటీని బలంగా ఢీకొంది. ప్రమాదంలో నలుగురు గాయాలకు గురికాగా చికిత్స ఆస్పత్రికి నిమిత్తం తర లిస్తుండగా నాగరాజు మధ్యలో కానరాని లోకాలకు చేరిపోయాడన్నారు. క్షతగాత్రులైన మోహన్, నితిన్‌కుమార్‌లు సిజన్ ఆస్పత్రిలో, కృష్ణ యాదవ్‌ను కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స అందుకుంటున్నట్లు పేర్కొన్నారు.

# జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ అధికారులకు ఆదేశాలు


అంతర్‌చిత్రంలో వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న పభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ హాజరై కలెక్టర్ శరత్, ఎస్పీ రమణ కుమార్, జెసి వీరారెడ్డి

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్‌లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను జిల్లాల్లో విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. బుధవారం హైదరాబాద్ నుండి సిఎస్, రాష్ట్ర ఉన్నత అధికారులతో కలిసి మూడు రోజుల పాటు నిర్వహించు "తెలంగాణ జాయతీ సమైక్యత వజ్రోత్సవాల" నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ,తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను జిల్లాలో సెప్టెంబర్ 16వ తేదీ నుండి 18వ తేదీ వరకు కట్టుదిట్టంగా నిర్వహించాలని, 16వ తేదీన ప్రతి నియోజకవర్గంలో నిర్వహించే ర్యాలీ రూట్ మ్యాప్ తయారు చేసుకోవాలన్నారు. నియోజకవర్గ కేంద్రల్లో ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధుల సహకారంతో భారీ ర్యాలీ, సమావేశం నిర్వహించాలని తెలిపారు. భారీ సంఖ్యలో ప్రజలు హాజరవుతున్న నేపథ్యంలో భోజనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, అధిక సంఖ్యలో కౌంటర్లను మండలాల వారీగా ఏర్పాటు చేయాలని సూచించారు. 17న జిల్లా కేంద్రాల్లో ముఖ్య అతిథిచే జాతీయ పతకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని, హైదరాబాద్‌లో జరిగే ఆదివాసీ భవన్, బంజారా భవన్ ప్రారంభానికి జి ల్లాకు కేటాయించిన లక్ష్యాల మేరకు ఎస్టీలకు తరలించాలని, బస్సు భోజనం సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. సెప్టెంబర్ 18వ తేదీన జిల్లా కేంద్రాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రముఖ కళాకారులను, స్వాతంత్ర సమరయోధులకు సన్మానం చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ముఖ్యమైన భవనాలను ట్రై కలర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ సమైక్యత దినోత్సవం ఘనంగా నిర్వహించడానికి అన్ని రకాల పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 16న జిల్లాలో ఉన్న 5 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో భారీ ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని, స్థానిక ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకొని ర్యాలీ విజయవంతం చేస్తామని తెలిపారు. ర్యాలీ అనంతరం భోజనం ఏర్పాట్ల కోసం అవసరమైన అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో ఎస్పీ రమణ కుమార్, అదనపు కలెక్టర్ వీఆరెడ్డి, డిఆర్‌ఓ, జిల్లా అధికారలు, ఆర్టీసి ఆర్ఎం తదితరులు పాల్గొన్నారు.

### సిద్దిపేట జిల్లా నుంచి..

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** మూడు రోజుల పాటు జరిగే తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం సీఎస్ వివిధశాఖ ముఖ్య అధికారులతో కలిసి తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, సీపీ ఎన్.శ్వేత, జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్, డిఆర్‌డిఎ పిడి గోపాల్‌రావు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు. 16,17,18వ తేదీలలో ఉత్సవాలను షెడ్యూల్ ప్రకారం జరపాలని సూచించారు. 16న అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో 15 వేల మంది విద్యార్థులు, యువకులు, మహిళలతో ర్యాలీ నిర్వహించాలని ర్యాలీ అనంతరం భోజన సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ర్యాలీ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జగరకుండా పోలీసు సహకారంతో పకడ్బంధీ ఏర్పాటు చేయాలన్నారు. 17న జిల్లా కేంద్రంలో ముఖ్య అతిథితులు జాతీయ జెండాలను ఎగురవేస్తారని గ్రామ పంచాయతీలు, మండల, పురపాలక సంఘాలు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జెండాలు ఎగురవేయాలన్నారు. అలాగే ఎస్టీ ప్రజాప్రతినిధులు, ఉద్యోగులను ప్రత్యేక వాహనాల ద్వారా హైదారాబాద్‌లో నిర్వహించనున్న అదివాసి గిరిజన సమ్మేళన కార్యక్రమానికి తరలించాలన్నారు. 18న కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భగా జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు నిర్వహించే తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, యువకులు, మహిళలు పాల్గొనేలా తగు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. 16న నియోజకవర్గ కేంద్రాలలో పెద్దయెత్తు న ర్యాలీలు తీయడానికి ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేశామని వివరించారు. 17న ముఖ్య అతిథిచే జాతీయ జెండా అవిష్కరణ, 18న సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్వో చెన్నయ్య, ఆర్డీఓలు జయచంద్రా రెడ్డి, అనంతరెడ్డి, జడ్పీ సీఈఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, సీపీ, అదనపు కలెక్టర్ తదితరులు

### మెదక్ జిల్లా నుంచి..

**మెదక్ అర్బన్, సెప్టెంబర్14 ప్రభాతవార్త:** తెలంగాణ జాతీయ సమైక్య వజ్రోత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హరీష్ తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ రాష్ట్ర ఉన్నత అధికారులతో కలిసి మూడు రోజుల పాటు నిర్వహించు తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మేడ్చల్ జిల్లా నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ హరీష్ మాట్లాడుతూ 16న జిల్లాలోని మెదక్, నర్సాపూర్ శాసన సభ నియోజకవర్గాల్లో 15 వేల మం దితో భారీ ర్యాలీ నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, స్థానిక ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకొని ర్యాలీ విజయవంతం చేస్తామని అన్నారు. ర్యాలీ అనంతరం భోజనం ఏర్పాట్ల కోసం అవసరమైన కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి కౌంటర్ వద్ద అధికారులకు బాధ్యతలు అప్పగించామని అన్నారు. 17న జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంఘనంగా నిర్వహిస్తామని అన్నారు. ఆ రోజు ఉదయం జిల్లా నుండి ఎస్టీ ప్రజాప్రతినిధు లు, అధికారులు, స్వయం సహాయక బృంద సభ్యులను హైదరాబాద్ చేరు విధంగా తరలిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 18న జిల్లా కేంద్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని, స్వాతంత్ర్య సమరయోధులను, కళాకారులను సన్మానించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్, జిల్లా పరిషత్ సీఈవో శైలేష్, డీఆర్‌డీవో సాయిరాం, డీఎస్పీ సైదులు, జిల్లా రవాణాధికారి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా విద్యా శాఖాధికారి రమేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్, యువజన సంక్షేమాధికారి నాగరాజు, ఆర్‌అండ్‌బిశ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్

# జిల్లా అధ్యక్షుడికి సేవలను హైకమాండ్ గుర్తింపు

**రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియామకం**

**రాష్ట్రమంత్రులు కేటీఆర్, హరీష్ రావులను కలిసిన చింతా ప్రభాకర్**

**పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సవాలు**


మంత్రి కేటీఆర్‌ను కలిసిన చింతాప్రభాకర్

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, సంగారెడ్డి టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు చింతా ప్రభాకర్ నియామకంపట్ల సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా టీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ ఆనందోత్సవాలు జరుపుకుంటున్నారు. ఆయన నియామకం జరిగిన వెంటనే జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సంగారెడ్డిలోని ఐబి వద్ద టపాసులు, బాణసంచా కాలుస్తూ ఆనందోత్సవాలు జరుపుకున్నారు. జిల్లాలోని వివిధ మండలాల ప్రజాప్రతినిధులు ఆయన నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానుల రాకతో ఆయన నివాసం సందడిగా మారింది. ఆయన అభిమానులు గజమాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అభిమానులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు అందరికి సమయం కేటాయిస్తూ అందరి ఆధారభిమానాలను చురగొం టున్నారు. నియామక ఉత్తర్వులు జారీ అయిన వెంటనే మాజీ ఎమెల్యే చింతా ప్రభాకర్ రాష్ట్ర ఐటి పురపాలక శాఖమంత్రి కేటీఆర్‌ను, రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి హరీష్ రావులను కలిసి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి నమ్మకమైన కార్యకర్తగా, నాయకునిగా పనిచేస్తూ వచ్చిన చింతా ప్రభాకర్‌కు రాష్ట్ర ప్రభుత్వం తగిన గుర్తుంపును ఇవ్వడం పట్ల ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుకెళ్లడంలో ప్రత్యేక శైలిని కనబర్చే చింతా ప్రభాకర్ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు ప్రజల మధ్యనే ఉంటూ ప్రజలకు నేనున్నానని భరోసానుకల్పిస్తూ కార్యకర్తల్లో, ప్రజల్లో ధైర్యాన్ని నింపుతుండడం ఆయనకు అనుకూలమైన అంశమని పార్టీ శ్రేణులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. నమ్మిన సిద్ధాంతం కొరకు కష్టపడి పనిచేసే నాయకునిగా పేరుతెచ్చుకున్న చింతా ప్రభాకర్ మున్సిపల్ చైర్మన్‌గా, సంగారెడ్డి నియోజకవర్గ శాసనసభ సభ్యునిగా పనిచేసిన అపార అనుభవం ఉన్న నాయకుడు చింతా ప్రభాకర్.


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శరత్, హాజరైన జెసి, తదితరులు

## జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను విజయవంతం చేయాలి : కలెక్టర్

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** ఈ నెల 16 నుండి 18 వరకు నిర్వహించనున్న "తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను" జిల్లాలో విజయవంతం చేయడంలో అధికారులందరూ సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో "తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల" ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ"తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల" ఏర్పాట్లను ప్రణాళికతో పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయిలో నియోజవర్గ స్థాయిలో మూడు రోజుల పాటు జరిగే వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదన్నారు. 16న ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాలు, అన్ని వర్గాల ప్రజల సమన్వయంతో భారీ ర్యాలీ నిర్వహించాలని తెలిపారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను సంబంధించి అవసరమైన ఏర్పాట్లను ప్రాణాళికతో పూర్తిచేయాలని తెలిపారు. 17న జిలా కేంద్రంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదే రోజున జిల్లాలో గల ఎస్‌టి అధికారులు, సిబ్బంది, ఎస్‌టి వర్గాల ప్రజలు, హైదరాబాద్ కు తరలి వెళ్లేందుకు అవసరమైన వాహనాలను తాగునీరు, భోజన వసతి కల్పించాలని అందు కు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు పకడ్బందీయ చేయాలని సూచించారు. 18న సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జాతీయ సమైక్యత వజ్రోత్సవాలలో అందరూ భాగస్వాములపై వజ్రోత్సవ వేడుకలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా అధికారులు డిఆర్‌డిఓ, జెడ్పి సిఈఓ, డిపిఓ, ఆర్‌టిసి ఆర్ఎం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్అండ్ఆర్ కాలనీలో అదనపు కలెక్టర్ పర్యటన


సమస్యలపై అధికారులతో చర్చిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

**ములుగు, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):** కొండపోచమ్మ జలాశయం నిర్మాణం కోసం ప్రభుత్వానికి సహకరించి సర్వం త్యాగం చేసిన భూనిర్వాసితుల సౌకర్యార్థం తున్కిబొల్లారం సమీపంలో నిర్మించిన ఆర్అండ్ఆర్ కాలనీ మామిడ్యాల, బహిలంపూర్, తానేదార్‌పల్లి గ్రామాల్లో మిగిలి ఉన్న పనులన్నింటినీ త్వరలోనే పూర్తి చేస్తామని సిద్దిపేట జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ ఆర్డీఓ విజయేందర్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, తహసీల్దార్ ప్రవీణ్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులతో కలిసి కాలనీలో పర్యటించి అక్కడ ఉన్న సమస్యలన్నింటినీ గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిర్మాణం, గ్రామ దేవతల ఆలయాల నిర్మాణం, ఆరోగ్యకేంద్రం ఏర్పాటు, మిషన్ భగీరథ పైప్‌లైన్, వైకుంఠధామం, సిసి రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మించడం కోసం క్షేత్రస్థాయిలో స్థలాలను పరిశీలించి సంబంధిత అధికారులకు త్వరలోనే నాణ్యతతో కూడిన పనులను చేపట్టి త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలన్నింటినీ త్వరగా పూర్తి చేయాలంటే గ్రామస్తులు సహకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు డిప్యూటీ తహసీల్దార్ రఘువీర్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోడూరు భూపాల్‌రెడ్డి, రాష్ట్ర తెరాస యూత్ విభాగం ప్రధాన కార్యదర్శి జుబేర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు, ఉపసర్పంచ్ సైదయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ గంట సత్తయ్య, మాజీ సర్పంచ్ సత్తయ్యచారి, తెరాస మండల పార్టీ ఉపాధ్యక్షుడు యంజాల అయిలయ్యయాదవ్, మధుసూదన్‌రెడ్డి, కోడూరు నర్సింహ్మారెడ్డి, ఆరె సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొడుకును కొట్టిన కుటుంబ సభ్యుల రిమాండ్

**కంది, సెప్టెంబరు14, ప్రభాతవార్త:** తనకు ఆస్తి పంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న కొడుకును తండ్రి, సవతి తల్లిలు హత్య చేసేందుకు యత్నించిన కుటుంబ సభ్యులను రిమాండ్‌కు తరలించిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. ఇంద్రకరన్ సిఐ కథనం ప్రకారం...ఈనెల 1వ తారీఖున చేర్యాల్ గ్రామానికి చెందిన బుడగజంగం అశోక్, తన రెండవ భార్య కౌశల్య, తమ చిన్న కుమారుడు దుర్గేశ్‌లు అశోక్ మొదటి భార్య కుమారుడు అశోక్(25)ను ఆస్తిలో వాటా అడుగుతున్నాడని ముగ్గురు కలసి దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. అశోక్ మృతి చెందినట్లు గుర్తించి వదిలేసి పోయారు. అశోక్ ఆస్పత్రిలో చికిత్స అందుకుంటూ కోలుకుంటున్నాడు. అశోక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ చేర్యాలలో అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు సిఐ వివరించారు.

## మద్యం తాగి బైక్ నడిపిన వ్యక్తికి జైలు శిక్ష

**వర్గల్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం చౌదరిపల్లి గ్రామానికి చెందిన భువనగిరి మల్లేష్ అనే వ్యక్తి మద్యం సేవించి బైక్ నడుపగా అతనిపై కేసు నమోదు చేసి గజ్వేల్ కోర్టులో హాజరుపర్చినట్లు గౌరారం ఎస్ఐ సంపత్‌కుమార్ తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపినందుకు గానూ మల్లేష్‌కు గజ్వేల్ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ సంపత్‌కుమార్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.



శ్రీసంతోషిమాత దేవాలయంలో జమ్మి మొక్కను నాటుతున్న చైర్మన్, ఈవో తదితరులు

## చాలా పవిత్రమైనది జమ్మి వృక్షం

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం జమ్మి చెట్టును రాష్ట్ర వృక్షంగా ప్రకటించినందుకు ప్రతి దేవాలయంలో జమ్మి మొక్కను నాటాలని దేవాదాయ, ధర్మాదాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో దేవాలయ చైర్మన్ మాంకాల నవీన్‌కుమార్, కార్యనిర్వహణాధికారి పి.విశ్వనాథ్‌శర్మ, సిబ్బంది, అర్చకులు పూజలు నిర్వహించి, జమ్మి మొక్కను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మి వృక్షం అనేది చాలా పవిత్రమైన వృక్షమన్నారు. చెట్టుకు దసరా పండుగరోజున పూజలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ వృక్షం సాంస్కృతిక, మతపరంగా ఔషద గుణాలు కలిగి ఉంటుందన్నారు. కార్యక్రమంలో అర్చకులు రామకృష్ణ, మధుసూదన్‌శర్మ, సిబ్బంది శంకర్, వాసు, కనకమ్మ, భక్తుల, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రభుత్వం పెద్దపీట



బతుకమ్మ తెప్పే నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

**బెజ్జంకి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** సంస్కృతి, సాంప్రదాయాలకు రాష్ట్ర సర్కారు పెద్దపీట వేస్తుందని ఎంపిపి లింగాల నిర్మల, జడ్పీటిసి కనగండ్ల కవిత అన్నారు. బుధవారం వీరాపూర్ గ్రామంలో సర్పంచ్ గన్నమనేని అనితరావు ఆధ్వర్యంలో పోచమ్మకట్ట వద్ద బతుకమ్మ తెప్పే నిర్మాణానికి వారు భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఊర చెరువల వద్ద బతుకమ్మ తెప్పెలు, బతుకమ్మ విగ్రహాలను ఏర్పాటుచేసి పండగ వాతావరణంకలిగేలా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు కచ్చు రాజయ్య, మహిపాల్‌రెడ్డి, ముక్కిస పద్మారెడ్డి, రేవోజు భాస్కరచారీ, లక్ష్మణ్, సుధీర్ రావు, మహేందర్‌రెడ్డి, తిరణ్, రాజయ్య, చెన్నారెడ్డి, ప్రశాంత్, భూమయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మహిళాసంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ రాము

**బెజ్జ ంకి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** జాతీయ సమైక్యత వజ్రోత్స వాలను విజయవంతం చేయాలని ఎంపిడిఓ దమ్మని రాము అన్నారు. బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులతో జాతీయ సమైక్యత సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16,17, 18వ తేదీలలో మూడు రోజుల పాటు జరిగే జాతీయ సమైక్యత వజ్రోత్స వాలను విజయవంతం చేయాలన్నారు. 16న మానకొండూరు నియోజకవర్గంలో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. 17న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న వారిని సన్మానించడం జరుగుతుందన్నారు. జన సమీకరణ చేయడంలో సీఎలు బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి లింగాల నిర్మల, జడ్పీటిసి కనగండ్ల కవిత, తహశీల్దార్ విజయప్రకాష్‌రావు, ఎఎంసి చైర్మన్ కచ్చు రాజయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సంజీవరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## బిజెవైఎం ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ



బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

**హుస్నాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** బిజెపి రా ష్ట్ర కమిటీ ఆదేశాలు, జిల్లా కమిటీ పిలుపు మేరకు సెప్టెంబరు 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు బొప్పిశెట్టి భీమేశ్వర్ ఆధ్వర్యంలో రూరల్ అధ్యక్షుడు శ్రావణ్‌రెడ్డి, అక్కన్నపేట మండల అధ్యక్షుడు కొయ్యాడ కార్తీక్, కోహెడ మండల అధ్యక్షుడు కంది సతీష్‌రెడ్డి, భీమదేవరపల్లి మండల అధ్యక్షుడు శ్యామ్‌లు హుస్నాబాద్‌లో బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి, సర్దార్ వల్లబాయ్ పటేల్ చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర నాయకులు గురుమూర్తి శివకుమార్, నియోజకవర్గ నాయకులు బొమ్మ శ్రీరాంచక్రవర్తి హాజరయ్యారు. కార్యక్రమంలో ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ లక్కిరెడ్డి తిరుమల,జిల్లా కోశాధికారి దొడ్డి శ్రీనివాస్,పందిల్ల ఎంపిటిసి బాణాల జయలక్ష్మి, హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, లక్ష్మినారాయణ, చిరంజీవి, బొమ్మగాని సతీష్, సమ్మయ్య, అరుణ్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం
## పిఆర్‌టియూతోనే సాధ్యం : ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

**హుస్నాబాద్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పిఆర్‌టియూతోనే సాధ్యం అని ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి అన్నారు. బుధవారం హుస్నాబాద్ మండలంలోని పలు పాఠశాలలను పిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు శశిధర్‌శర్మ, మండల అధ్యక్ష కార్యదర్శులు పంజా రాజమల్లు, రాజయ్యలతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో ఉపాధ్యాయులను సమస్యలు అడిగి తెలుసుకుని,పిఆర్‌టియూ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు 317 జివో ద్వారా ఎదురైన సమస్యలకు త్వరలో తీరబోతుందన్నారు. సమస్య పరిష్కారం అయిన వెంటనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు నిర్వహించడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, రజాక్, అక్కన్నపేట మండల అధ్యక్ష కార్యదర్శులు లావుడ్య కిషన్‌నాయక్, లింగారెడ్డి, మోహన్‌రెడ్డి, బాల్‌రెడ్డి, రాజమల్లయ్య పాల్గొన్నారు.

## మంజులక్క యువసేనలో చేరికలు

**అక్కన్నపేట, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** మండలంలోని కుందన్‌వానిపల్లి గ్రామనకి చెందిన యువత బుధవారం సామాజక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి ఆధ్వర్యంలో మంజులక్క యువసేనలో చేరగా యువతకు మంజులరెడ్డి కండువాలు కప్పి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ కర్ణకంటి మంజులరెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా చేస్తున్నా సేవా కార్యక్రమాలకు ఆకర్శితులై మంజులక్క యువసేనలో చేరామన్నారు. యువసేనలో చేరిన వారిలో శ్యామ్, రాజు, అనిల్, మాధవ్, అచ్యుత్, సాగర్, వికాస్, కిట్టు, సంతు, శ్రవన్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై వివక్ష చూపుతున్న కేంద్ర ప్రభుత్వం



ఎమ్మెల్యే రఘునందన్‌రావు దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టిఆర్ఎస్ నాయకులు

**తొగుట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు అసెంబ్లీలో అంబేద్కర్ పేరు ఎత్తగానే నోటమాట రావడంలేదని టిఆర్ఎస్ పార్టీ మండల అధ యక్షుడు జీడిపల్లి రాం రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు బోధనం కనకయ్య, సర్పంచ్ బొడ్డు నర్సింహులు, ఎంపిటిసి కొమ్ము శరత్, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు చిలువేరి మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బక్క కనకయ్య అన్నారు. అసెంబ్లీలో సిఎం కెసిఆర్ పార్లమెంటుకు భారతరత్న,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పేరు పెట్టాలని తీర్మానం చేసిన సందర్భంగా బిజెపి ఎమ్మెల్యేగా రఘునందన్‌రావు మద్దతు పలకకుండా సభ నుంచి వెళ్లిపోయినందుకు నిరసనగా బుధవారం ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఒక్క భారతదేశంలోనే కాకుండా ప్రపంచ దేశాల్లో ఎంతో గౌరవం ఇస్తున్నారని అన్నారు. పార్లమెంటుకు ఆయన పేరు పెట్టి గౌరవం కల్పించాలని సిఎం కెసిఆర్ అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగిందన్నారు. బిజెపి మినహా అన్ని పార్టీలు మద్దతు ప్రకటించాయని చెప్పారు. ఓట్లు కావాలి కానీ దళితుల ఉద్దరణ బిజెపి ప్రభుత్వానికి అవసరం లేదన్నారు. పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలా.. వద్దా అన్న విషయాన్ని బిజెపి నాయకులు స్పష్టం చేయాలన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సంజయ్ నోరు మెదపక పోవడం సరికాదన్నారు. దళితల కోసం సిఎం కెసిఆర్ కృతనిశ్చయంతో పనిచేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు కలిమొద్దీన్, నాయకులు దోమల కొమురయ్య, కంది రాంరెడ్డి, బిక్కనూరి శ్రీశైలం, మంగ నర్సింలు,మాజీ సర్పంచ్ నర్సింలు, నరేందర్‌గౌడ్, రాజిరెడ్డి, అరుణ్, భిక్షపతి, రమేష్, అశోక్, అమీర్, నర్సింలు,యాదగిరి, వెంకట్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, రాజయ్య, ప్రశాంత్, బాలరాజు, స్వామి, యాదగిరి పాల్గొన్నారు.



యూత్ విభాగం నూతన అధ్యక్షున్ని సన్మానిస్తున్న ఎంపిపి, జెడ్‌పిటిసి

## టిఆర్ఎస్ మండల అనుబంధ కమిటీల నియామకం

**మర్కుక్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):** టిఆర్ఎస్ పార్టీ అనుబంధ కమిటీలను పార్టీ మండల అధ్యక్షుడు కర్ణాకర్‌రెడ్డి, ఎంపిపి పాండుగౌడ్, జెడ్పిటిసి మంగమ్మరాంచంద్రం ఆధ్వర్యంలో బుధవారం ఎన్నుకున్నారు. టిఆర్ఎస్ యూత్ విభాగం మండల అధ్యక్షునిగా ఇప్పలగూడెం గ్రామానికి చెందిన భాస్కర్‌రెడ్డి, మండల బిసిసెల్ అధ్యక్షునిగా పాములపర్తి గ్రామానికి చెందిన మ్యాకల కనకయ్యముదిరాజ్, మండల మహిళా అధ్యక్షురాలిగా ఎర్రవల్లి గ్రామానికి చెందిన తుమ్మ ధనలక్ష్మికృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు కర్ణాకర్‌రెడ్డి, ఎంపిపి, జెడ్‌పిటిసిలు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి బాధ్యతగా పనిచేయాలని వారికి సూచించారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన భాస్కర్‌రెడ్డి, కనకయ్య మాట్లాడుతూ మాపై నమ్మకంతో మండల పార్టీ అనుబంధ సంఘం అధ్యక్షులుగా నియమించడం సంతోషంగా ఉందని, తమవంతు బాధ్యతగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపిపి బాల్‌రెడ్డి, నాచారం చైర్మన్ హరిపంతులు, నాయకులు సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ. 10 వేలు అందజేత

**గజ్వేల్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):** తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్టు బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తుందని ట్రస్టు చైర్మన్ తలకొక్కుల లక్ష్మణ్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ మండలం కోమటిబండ గ్రామానికి చెందిన చాకలి ప్రశాంత్ గత నెలలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ తలకొక్కుల లక్ష్మణ్ బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కోశాధికారి దుర్గాప్రసాద్, కార్యదర్శి మధుసూదన్, ఆడెపు కృష్ణమూర్తి, టి.సతీష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని కొండాపూర్ గ్రామానికి చెందిన భవన నిర్మాణ రంగ కార్మికుడు తీగుళ్ళ వెంకటేశ్ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతుచెందాడు. విషయం తెలుసుకున్న భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నర్ర బిక్షపతి కార్మికులతో కలిసి మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి రూ.13వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిఎంఆర్‌కెఎస్ మండల కార్యదర్శి పిట్టల ఎల్లేశం, కిషోర్, కొండాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కృష్ణ, ఉపాధ్యక్షుడు కృష్ణ, సత్యనారి, ప్రభు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాల ఏర్పాటుతో
## ప్రజలకు భద్రతాభావం ఏర్పడుతుంది : ఎసిపి రమేష్

**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):** సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ప్రజలకు భద్రతాభావం ఏర్పడుతుందని గజ్వేల్ ఎసిపి ఎం.రమేష్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొండపోచమ్మ ఆలయం ఆవరణలో గ్రామస్తులకు, దుకాణదారులకు, వ్యాపారస్తులకు సిసి కెమెరాల ఏర్పాటుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిసి కెమెరాలతో ఏదైనా సంఘటన జరిగితే వెంటనే తెలుసుకొని దోషులను నిర్ధారించవచ్చని అన్నారు. చాలా నేరాల్లో నిందితులు దోషులుగా రుజువు కావడానికి సిసి కెమెరాల సాక్ష్యం ఎంతగానో ఉపయోగపడిందని, సిసి కెమెరాల వల్ల నేరాలు జరుగకుండా నియంత్రించవచ్చని, అంతేకాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండడానికి ఉపకరిస్తాయని అన్నారు. సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఒక్క సిసి కెమెరా వంద మంది కానిస్టేబుళ్ళతో సమానం అని, 24 గంటలు, 365 రోజులు నిర్విరామంగా సిసి కెమెరాలు పనిచేస్తామని, నేను సైతం కార్యక్రమం ద్వారా ప్రజలను, ప్రజాప్రతినిధులను, వ్యాపారస్తులను భాగస్వామ్యం చేస్తూ సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రజితరమేష్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కావ్యదర్గయ్య, ఎస్ఐ కృష్ణమూర్తి, కొండపోచమ్మ ఆలయ చైర్మన్ జంబుల శ్రీనివాస్‌రెడ్డి, ఆలయసిబ్బంది వెంకట్‌రెడ్డి, కనకయ్య, గ్రామ పెద్దలు మహేందర్‌రెడ్డి, అంజిరెడ్డి, యాదగిరి, రాజు తదితరులు పాల్గొన్నారు.



సిసి కెమెరాలపై అవగాహన కల్పిస్తున్న ఎసిపి రమేష్

## ఉమ్మడి దౌల్తాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఇప్ప లక్ష్మి

**రాయపోల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** దౌల్తాబాద్, రాయపోల్ ఉమ్మడి మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రాయపోల్ మండలం తిమ్మక్కపల్లి గ్రామానికి చెందిన ఇప్ప లక్ష్మిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. మార్కెట్ కమిటీల చట్ట ప్రకారం రిజర్వేషన్లు మారడంతో దౌల్తాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బీసీ మహిళలకు కేటాయించారు. ఇప్పటివరకు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పనిచేసిన పడకంటి శ్రీనివాస్ గుప్తా పదవి కాలం ముగియడంతో నూతన పాలకవర్గం నియమించడంతో రాయపోల్ మండలం మంతూరు ఎంపీటీసీగా పని చేస్తున్న ఇప్ప లక్ష్మికి అవకాశం దక్కింది. అలాగే మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా వేమ శ్రీనివాస్, డైరెక్టర్లుగా నాంపల్లి లక్ష్మన్, గుమ్మడి లింగం, నీరుడి సత్యనారాయణ, ఆర్ నాగరాజు, జహంగీర్, కే నాగరాజు, మల్లెశం,లక్ష్మి, బాల్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి,ఆశోక్ గుప్తా, సంతోష్‌కుమార్‌లను నియమించారు.త్వరలోనే పాలకమండలి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా ఇప్ప లక్ష్మి మాట్లాడుతూ..తనను దౌల్తాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించినందుకు కృషి చేసిన మంత్రి హరీష్‌రావుకు, ఎంపీ కొత్తప్రభాకర్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

## అభినవ అంబేద్కర్ సిఎం కెసిఆర్ : జడ్‌పిటిసి

**గజ్వేల్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):** భారతదేశానికి స్వతంత్రం సిద్దించక ముందు ఆనాటి అంబేద్కర్ దేశం గురించి, అన్ని వర్గాల ప్రజల బాగు గురించి ఆలోచించి రాజ్యాంగం పొందుపరిస్తే అంబేద్కర్ బాటలో సిఎం కెసిఆర్ ఆయన ఆశయాల కొనసాగిస్తూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని పనిచేస్తున్నారని గజ్వేల్ జెడ్‌పిటిసి పంగ మల్లేశం పేర్కొన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సిఎం కెసిఆర్‌ను అభినవ అంబేద్కర్ అన్నారు. దేశంలో ఉన్న ప్రజలందరూ దేశ రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్నారన్నారు. అసెంబ్లీలో పార్లమెంట్ భవనానికి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ పేరు పెట్టాలని ఆలోచన రావడం గొప్ప విషయమన్నారు. అసెంబ్లీలో తీర్మాణం చేసి పంపించడం హర్షించదగ్గ విషయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల అదృష్టం సిఎంగా కెసిఆర్ ఉండడం అన్నారు. ప్రజలను అన్ని విధాలుగా సంక్షేమ పథకాల ద్వారా ఆదుకోవడం జరుగుతుందన్నారు. వైద్య పరంగా చూసినా, విద్యపరంగా చూసినా అన్ని రంగాల్లో రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. దేశ రాజకీయాల్లో రానున్న రోజుల్లో సిఎం కెసిఆర్ పెను మార్పులు తీసుకువస్తారని, దేశాన్ని మర్చే శక్తి సిఎం కెసిఆర్‌కే ఉందన్నారు. సిఎం కెసిఆర్ 24 గంటలు రాష్ట్ర సంక్షేమం కోసమే పనిచేస్తారని, ఒక్క క్షణం తీరిక లేకుండా దేశ ప్రజల గురించి ఆలోచిస్తూ దేశానికి దశ దిశను చూపించాలనే తాపత్రయంతో ముందుకు ఆలోచిస్తున్నారన్నారు. ఇలాంటి నాయకుడే దేశ ప్రధాని కావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

## ఉపాధ్యాయుల సంక్షేమానికి పిఆర్‌టియు కృషి
### -ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి



పిఆర్‌టియు సభ్యత్వాలను అందజేస్తున్న ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):** ఉపాధ్యాయుల సంక్షేమానికి, విద్యారంగ పరిరక్షణకు కృషిచేసే ఏకైక సంఘం పిఆర్‌టియు అని ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో చేపట్టిన పిఆర్‌టియు సభ్యత్వ సేకరణ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంతో, ఉపాధ్యాయులతో మమేకం అవుతూ సమాజ విద్యాభివృద్ధికి కృషి చేసే సంఘం పిఆర్‌టియు అని అన్నారు. అనంతరం పిఆర్‌టియు సభ్యత్వాలను ఉపాధ్యాయులకు అందజేశారు. అదేవిధంగా నేషనల్ ప్లేయర్ సుజనను శాలువాతో సన్మానించి అభినందించారు. విద్యార్థిని సుజన భవిష్యత్తులో ఏ క్రీడల్లో పాల్గొన్నా పూర్తిస్థాయిలో ఖర్చులు భరిస్తానని ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా పిఆర్‌టియు అధ్యక్షుడు ఆదరాసుపల్లి శశిధర్‌శర్మ, పత్రికా సంపాదక వర్గ సభ్యుడు ఊడెం జైపాల్‌రెడ్డి, జగదేవ్‌పూర్ మండల అధ్యక్షుడు చిలుకూరి వెంకట్రాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుకునూరు శేఖర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యాయులు శివప్రసాద్, నాగార్జునసాగర్, నాయకులు శ్రీనివాస్, మినహాజుద్దీన్, వెంకటేష్, శశికళ తదితరులు పాల్గొన్నారు.

## బిసి గురుకులాల్లో కొత్త టైం టేబుల్ అమలు చేయాలి
### -పీఆర్టీయూ టీఎస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ

**మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** విద్యార్థుల సౌకర్యా ర్థం బీసీ గురుకులాల్లో నూతన కాల నిర్ణయ పట్టికను అమలు చేయాలని, సాంఘిక సంక్షేమ,గిరిజన సంక్షేమ, మైనార్టీ సంక్షేమ గురుకులాల్లో నూతన కాల నిర్ణయ పట్టికను అమలు చేస్తున్నారు కావున బీసీ గురుకులాల్లో కూడా నూతన కాల నిర్ణయ పట్టికను అమలు చేయాలని పీఆర్టీయూ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ బుధవారం మెదక్‌లో మాట్లాడుతూ ప్రభుత్వాన్ని కోరారు. అనేక గురుకులాలు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నందున విద్యార్థులకు సరిపడా మూత్రశాలలు, తరగతి గదులు, హాస్టల్ గదులు లేవని, విద్యార్థుల అసౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని పాఠశాల బోధన సమయం అన్ని గురుకులాల్లో మాదిరిగానే ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు ఉండే విధంగా కాల నిర్ణయ పట్టికలో మార్పు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధ్యులు ఎల్. మల్లారెడ్డి, మెదక్, ఘనపూర్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంతోష్ కుమార్, చంద్రశేఖర్, సతీష్‌రావు, సుభాష్‌రెడ్డి, మహేష్ కుమార్, రవి పాల్గొన్నారు.

# తెలంగాణ వీరులగాధలను స్మరించుకుంటూ ముందుకు సాగుదాం

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** నిజాం నిరంకుశ పాలన రజాకారుల అకృత్యాలను ఎదురొడ్డి విరోచితంగా పోరాటం చేసిన వీరుల పోరాట గాధలను, త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణలోని వివిధ ప్రాంతాలలో పాదయాత్రలు చేపట్టడం జరిగిందని ఎబివిపి సెంట్ర్ వర్కింగ్ కమిటీ సభ్యులు పి.శ్రీహరి అన్నారు.నైజాం విముక్తి తెలంగాణ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఎబివిపి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 13న నిజాంపేటనుంచి ప్రారంభమైన పాదయాత్ర 17న వీరబైరానిపల్లికి చేరుకుంటుంది. 75 కిలో మీటర్ల పాదయాత్రలో భాగంగా బుధవారం సిద్దిపేట జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. 1947 అగస్టు 15న దేశానికి స్వాతంత్రం వచ్చి దేశ ప్రజలు సంబరాలు జరుపుకుంటున్న వేళ హైదారాబాద్ రాష్ట్రంగా ఉన్న తెలంగాణ ప్రాంతం నిజం నిరంకుశ పాలన రజాకారుల అకృత్యాలు, దాడులతో మగ్గిపోయిందన్నారు. తెలంగాణ ప్రజల విరోచిత పోరాటం సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్యతో 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రాంతానికి నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి లభించిందన్నారు.



మాట్లాడుతున్న ఎబివిపి నాయకులు శ్రీహరి

తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వీరుల గాధలను స్మరిం చుకుంటూ ఎబివిపి ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో జాతీయ కార్మిక సలహా మండలి సభ్యులు కళాల్ శ్రీనివాస్, పాదయాత్ర ప్రముఖ్ కమల్ సురేష్, విభాగ్ కన్వీనర్ చాకలి చంద్రశేఖర్, నగర అధ్యక్షులు మురళి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్వేత, పాదయాత్ర సహ ప్రముఖ బీరకాయల వివేక వర్దన్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీకాంత్‌సాగర్, సురేందర్, ఎస్ఎఫ్‌డి విభాగ్ కన్వీనర్ లింగం పాల్గొన్నారు.



పాఠశాలను తనిఖీ చేస్తున్న ఎంఇవో తదితరులు

## కాసులాబాద్ పాఠశాలను తనిఖీ చేసిన అధికారులు

**మిరుదొడ్డి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** మండలంలోని కాసులాబాద్ ప్రాథమిక పాఠశాలను బుధవారం ఎంఈఓ జోగు ప్రభుదాస్, అర్ఐ రాజు, సర్పంచ్ తుమ్మల బాలరాజు తనిఖీ చేశారు. ఎంఈఓ ప్రభుదాస్ పాఠశాలలో అందిస్తున్న విద్య బోధనను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఅర్‌పి వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం

**గజ్వేల్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, పద్మశాలి సంఘం అధ్యక్షుడు తలకొక్కుల దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 16వ వార్డుకు చెందిన అర్థం బాలమణి రామకిష్టయ్య అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందగా ఎక్కువ మొత్తంలో ఖర్చు కావడంతో సిఎం రిలీఫ్‌ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. మంత్రి హరీశ్‌రావు, స్థానిక కౌన్సిలర్ తలకొక్కుల భాగ్యలక్ష్మిదుర్గాప్రసాద్‌ల సహకారంతో మంజూరైన రూ.60వేల చెక్కును రామకిష్టయ్య కుమారుడు నాగరాజుకు అందజేశారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

**అక్కన్నపేట, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** మండలంలోని చౌటపల్లి గ్రామానికి చెందిన చుంచు ఆశమ్మ ఇటీవల అనార్యోగంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని 25 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరులకు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు చుంచు పరందాములు, ప్రతినిధులు వెంకటరావు, శ్రీనివాస్‌రెడ్డి, నాగభూషణం, రాజేందర్, అనీల్ పాల్గొన్నారు.

## జాతీయ సమైఖ్యత దినోత్సవ ర్యాలీని విజయవంతం చేయాలి

**అక్కన్నపేట, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** జాతీయ సమైఖ్యత దినోత్సవం సందర్భంగా నేడు అనగా గురువారం రోజున హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో నిర్వహించే ర్యాలీకి అక్కన్నపేట మండలం నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెరాస అక్కన్నపేట మండల యూత్ అధ్యక్షుడు చిట్యాల సంపత్ పిలుపునిచ్చారు.ఈ ర్యాలీలో హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ పాల్గొంటున్నారని ఈ సందర్భంగా నిర్వహించే ర్యాలీ పట్టణంలోని మార్కెట్ యార్డు నుండి మల్లేచెట్టు చౌరస్తా మీదుగా తిరిగి మార్కెట్ యార్డు వరకు కొనసాగుతుందన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం

**మర్కుక్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):** మండల కేంద్రానికి చెందిన పాపోళ్ల సంపత్ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంత్రి హరీశ్‌రావు సహకారంతో మంజూరైన రూ. 60 వేల చెక్కును బుధవారం టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్ణాకర్‌రెడ్డి సర్పంచ్ భాస్కర్‌తో కలిసి లబ్దిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా కర్ణాకర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అజయ్‌రెడ్డి, ఆత్మ డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సాయిని మహేష్, పాపోళ్ళ రాజు, ప్రవీణ్‌రెడ్డి, బాబు, ప్రవీణ్, యశ్వంత్, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన రాజంగారి ఎల్లమ్మ వారం రోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. విషయం తెలుసుకున్న ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం బుధవారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. వీరితో పాటు నాయకులు కర్రోళ్ళ నర్సింలు, శ్రీగిరిపల్లి కృష్ణ, రాజంగారి కృష్ణబాబు, సర్దాని మల్లేశం, రామయ్య, మల్లయ్య, కొండనోళ్ళ ఎల్లయ్య, మొద్దు రవి, మహేష్ ఉన్నారు.

## లంపి స్కిన్ వ్యాధి పట్ల అప్రమత్తత అవసరం

**గజ్వేల్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):** పశువుల్లో లంపి స్కిన్ వ్యాధి ప్రమాదకరమని, పశువులను ప్రభావితం చేసే ఈ వ్యాధిని ముందస్తు టీకాతోనే నివారించవచ్చని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ బాబు పేర్కొన్నారు. బుధవారం రాజిరెడ్డిపల్లిలో 44 తెల్ల పశువులకు ముందస్తు టీకా వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంపి స్కిన్ వ్యాధి సోకిన పశువులకు చర్మంపై బొబ్బలు వస్తాయని, జ్వరం వస్తుందని, అవయవాలతో పాటు జ్ఞానేంద్రియాల వాపు, కళ్ళలో నీరు కారడం, లాలాజల స్రావం పెరగడం, దోమ లేదా పేలు, ఈగ వంటి కీటకాల కాటుతో ఈ వ్యాధి సోకే ప్రమాదం ఉందని స్పష్టం చేశారు. లంపి స్కిన్ వ్యాధి సోకిన పశువులు పాలు ఇవ్వవని, నిర్లక్ష్యం చేసిన పక్షంలో పశువులు చనిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ వ్యాధికి ఎలాంటి మందులు లేవని, ముందస్తు టీకా మాత్రమే ఉన్నట్లు తెలిపారు. పశువులలో ఈ వ్యాధి అంటువ్యాధిగా మారే ప్రమాదం ఉందని, వ్యాధి సోకిన పశువులకు ఇతర జబ్బులు రావచ్చని చెప్పారు. ఈ వ్యాధి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని గోవులు, పశువుల రవాణాను అరికట్టాలని సూచించారు. ఇది అంటువ్యాధి గనుక ఆరోగ్యకరమైన పశువులను దూరంగా ఉంచాలని, పశువులు ఉండే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కోరారు. ఎలాంటి అనుమానం వచ్చినా వెంటనే పశువైద్య అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రమేష్, హాజీ పాల్గొన్నారు.

## దళితులపై కపట ప్రేమ చూపిస్తున్న కెసిఆర్

**గజ్వేల్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):** దళితులమీద కపట ప్రేమ చూపిస్తున్న సిఎం కెసిఆర్‌పై కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు ఈదుగాని శివులు విమర్శించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కొన్ని నెలల క్రితం దళితబంధును ప్రవేశపెట్టి ఎవరికీ వర్తింపజేయకుండా మరిచిపోయారని, అసెంబ్లీలో పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెట్టాలని మరో నాటకం ఆడుతున్నారని, దళితులను నయవంచన చేస్తున్నారన్నారు. గతంలో ట్యాంక్‌బండ్‌పై 125 ఫీట్ల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠింపజేస్తామని చెప్పి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ఎందుకు పెట్టలేదన్నారు. పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెట్టడంతో పాటు తెలంగాణలో ఉన్న సచివాలయం కూడా అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. దళితులకు ఇచ్చిన హామీలు అన్నీ వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## దుబ్బాక పురపాలక కౌన్సిల్ సమావేశం

**దుబ్బాక, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** దుబ్బాక పురపాలక సంఘం సమావేశం మున్సిపల్ ఛైర్ పర్సన్ గన్నె వనితభూంరెడ్డి, కమిషనర్ గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా 20 ఎజెండా అంశాలను సభ ముందు ఉంచగా 18 అంశాలు ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది.రెండు ఆంశాలను రిజెక్ట్ చేయడం జరిగింది. బతుకమ్మ సందర్భంగా సంబందించిన లైటింగ్ అరేంజ్మెంట్స్‌కు రూ.8 లక్షలు, డిఆర్‌సిసి వర్మీ కంపోస్ట్ షెడ్డుల మిగులు పనికి రూ. 15 లక్షలు కేటాయించడం జరిగింది. పురపాలక సంఘం సానిటేషన్ విభాగానికి చెందిన కార్మికులకు బట్టలు, సబ్బులు కొనుగోలుకై తీర్మానించుకోవడం జరిగిందని తెలిపారు.



పురపాలక సంఘం సమావేశం



యువ మోర్చా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## యువ మోర్చా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**మెదక్ అర్బన్, సెప్టెంబర్14 ప్రభాతవార్త:** తెలంగాణ విమోచన కార్యక్రమంలో భాగంగా బుధవారం మెదక్ పట్టణంలో యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఉదయ్‌కిరణ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ హాజరయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందు జనార్ధన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు సుధాకర్‌రెడ్డి, నల్లాల విజయ్, జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ, సందీప్ రమాకాంత్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పట్లోరి పోగుల రాజు, మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు వీణ, యువమోర్చా మండలాల అధ్యక్షులు మహేష్, సాయిరెడ్డి,ప్రవీణ్, రమేష్, నాయకులు, మండల అధ్యక్షులు ప్రసాద్, యాదగిరి, శంకర్, శివరాం, ప్రభాకర్, చంద్రశేఖర్, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలి

**-జిల్లా కార్యవర్గ సభ్యుడు మల్లేశం**



వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మల్లేశం తదితరులు

**మెదక్, సెప్టెంబర్14 ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సభను ఈ నెల 17న సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగసభను విజయవంతంచేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మల్లేశం పిలుపునిచ్చారు. బుధవారం హవేళిఘనపూర్‌లోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మల్లేశం మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో కలిసి పోరాటం చేయని పార్టీలు విమోచన దినం పేరుతో మోసం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 1946లో ప్రారంభమైన సాయుధ పోరాటం 1951 వరకు కొనసాగిందని గుర్తు చేశారు. నిజాంతో వెట్టి చాకిరి విముక్తి కోసం, భూమి కోసం, భుక్తి కోసం, శిస్తులకు వ్యతిరేకంగా విరోచిత పోరాటం నిర్వహించారన్నారు. పోరాట చరిత్రను తెలుసుకొని వాస్తవాలు ప్రచారం చేయాలని ఆయన అన్నారు. ఈ నెల 17న చేగుంట మండలం పొలంపల్లి గ్రామంలో కేవల్ కిషన్ సమాధి వద్ద సీపీఎం మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సాయుధ పోరాట వారోత్సవాల సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు సీహెచ్. లచ్చాగౌడ్, దుర్గయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ భాషా దినోత్సవం



హిందీ భాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్న దృశ్యం

**మెదక్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** పాపన్నపేట మండలంలోని పాఠశాలల్లో బుధవారం హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాపన్నపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి ప్రతిభ చాటినవారికి బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు హరిసింగ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి హిందీ భాషను నేర్చుకోవాలన్నారు. హిందీ ఉపాధ్యాయుడు జంగం వీరేశం మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో హిందీ భాష జాతిని ఏకం చేయడంలో ఉపయోగపడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశం, చంద్రమోహన్, రమేష్ చౌదరి స్వామి, వేణుగోపాల్‌రెడ్డి, నరేందర్, శశికుమార్, యశోద, నాగరాణి,సుకన్య, నాగరాజులు పాల్గొన్నారు.

## నిధుల మంజూరు పత్రం అందచేత



మదూర్‌లో నిధుల మంజూరు పత్రాన్ని అందిస్తున్న పట్లోరి రాజు

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:** గ్రామాభివృద్ధికి అందరూ పాటుపడాలని టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు అన్నారు. బుధవారం మదూరు గ్రామంలో రజక భవన నిర్మాణానికి సిడిపి నిధుల మంజూరు పత్రాన్ని సర్పంచి నర్సమ్మ, రజక సంఘం సభ్యులకు అందించారు.కార్యక్రమంలో మదూర్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మిర్జాపల్లి సర్పంచి బక్కనగారి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు స్వామి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలపై పోరాడిన గొప్ప వ్యక్తి ప్రభాకర్

**రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**
ప్రజా సమస్యల కోసం పోరాడిన గొప్ప నాయకుడు శెనిశెట్టి ప్రభాకర్ అని కాట్రియాల ఉప సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ అన్నారు. బుధవారం మాజీ ఎంపిపి దివంగత శెనిశెట్టి ప్రభాకర్ వర్ధంతిని కాట్రియాలలో గల ఆయన విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజాసమస్యల కోసం పోరాడిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. కాట్రియాల గ్రామస్థుడైనప్పటికీ కేవలం ఒక గ్రామానికే కాకుండా ఉమ్మడి రామాయంపేట మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల ప్రజల పక్షాన నిలబడ్డ ఏకైక నాయకుడని ఆమె గుర్తుచేశారు. చివరికి ప్రజల కోసం పోరాడి ఆయన జీవితాన్నే అంకితం చేసి ప్రాణాలు అర్పించిన గొప్పవ్యక్తి అని అన్నారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ సాయిరెడ్డి, శైశైలం రెడ్డి, వెంకట్‌రెడ్డి, మైలారం భూమయ్య, బిల్లం మల్లారెడ్డి, ద్యాగల ఎల్లం, ద్యాగల సిద్దరాములు, కట్ట సిద్దరాములు గ్రామస్థులు పాల్గొన్నారు.



ప్రభాకర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# దళితుల పట్ల వివక్ష మానుకోవాలి



బిజెపి ఎమ్మెల్యే రఘునంధన్ రావు దిష్టిబొమ్మ దహనం

**దుబ్బాక, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**
నూతన పార్లమెంట్ భవనానికి డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ పేరు పెట్టడం బిజెపికిగాని, ఎమ్మెల్యేకు గాని ఇష్టంలేదని స్పష్టంగా కనిపిస్తుందని, ఎమ్మెల్యే రఘునంధన్‌రావు దళితుల పట్ల వివక్ష మానుకోవాలని దళిత సంఘాలు డిమాండ్ చేశారు. బుధవారం దుబ్బాక పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ఎమ్మెల్యే రఘునంధన్ రావు దిష్టిబొమ్మను దళిత సంఘ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన పార్లమెంట్ భవనానికి ప్రపంచ మేధావి, భారత రత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని శీతాకాలం అసెంబ్లీ సమావేశంలో భాగంగా తెలంగాణ సీఎం కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడేంట్, మంత్రి కేటీఆర్ ఆద్వర్యంలో తీర్మానం చేసే సమయంలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునంధన్‌రావు సభలో నుండి ఉద్దేశపూరితంగానే సభనుండి బయటికి వెల్లిపోయాడని ఆరోపించారు. నిజంగా బిజెపి దళితుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే రఘునంధన్‌రావు తమ వైఖరిని మార్చుకోవాలని, లేకపోతే వచ్చే ఎన్నికల్లో దళితులు తగిన బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, దళిత ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టాలి

**మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్**

**నర్సాపూర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** టిఆర్ఎస్ పార్టీలో జనాబా దామాషా ప్రకారం పదవులు కేటాయించాలని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో నూతనంగా నిర్మిస్తున్న సచివాలయానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరును పెట్టాలన్నారు. టిఆర్ఎస్ పార్టీలో ప్రస్తుతం ఉన్న వారికి జనాభా దామాషా ప్రకారం పదవులను కేటాయించాలన్నారు. త్వరలో జరిగే మునుగోడు ఉప్ప ఎన్నికల్లో ఓట్లు సాధించడం కోసమే సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతా ప్రభాకర్‌కు హ్యాండ్లూమ్ చైర్మన్ పదవి కేటాయించినట్లు చెప్పారు. కొత్త వారిని చేర్చుకొని పదవులు కట్టబెట్టె సంస్కృతి టిఆర్ఎస్ పార్టీలోనే ఉందన్నారు. ప్రగతి భవన్‌కు మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఎంట్రీ లేదని ఆయన విమర్శించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్‌తోపాటు కౌన్సిలర్ ఎరుకలి యాదగిరి, మాజీ వార్డు సభ్యులు మంద రమేష్, నాయకులు రమేష్‌యాదవ్, చంద్రు,దేవేందర్‌యాదవ్, నాగేష్‌యాదవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బివిఆర్ఐటి కళాశాల విద్యార్థుల ప్రతిభ

**నర్సాపూర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** అమెరికన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజనీర్స్ ఆధ్వర్యంలో బీఐటి వెల్లూర్‌లో ఈ నెల 9, 11 తేదీలలో నిర్వహించిన జాతీయ స్థాయి విద్యార్థుల సదస్సులో నర్సాపూర్ బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభను చాటారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ అప్పలనాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులు సంజన, లిఖిత, గోపి, తేజ వ్యర్థ పదార్థాల నుంచి పర్యావరణానికి అనుకూలమైన ఉత్పత్తుల తయారీ అనే పరిశోధన అంశంపై మాట్లాడి రెండవ బహుమతి సాధించారు. వ్యర్థ పదార్థాల పునర్వినియోగం ద్వార కాలుష్యం తగ్గడమే కాకుండా పర్యావరణ అనుకూలమైన ఉత్పత్తులను తయారు చేయవచ్చు అనేది ఈ పరిశోధన ముఖ్య ఉద్దేశమని ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్ తెలిపారు. విద్యార్థుల పరిశోధనకు సహకరించినా డిపార్టమెంట్ హెచ్ఓడి ప్రొఫెసర్ డాక్టర్ జిబి రాధికకు ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసాద్‌తో పాటు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ ఎంపిటీసీ నాగేశ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**నర్సాపూర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన మాజీ ఎంపిటీసీ కుమ్మరి నాగేశ్‌ను ఎమ్మెల్యే చిలుములు మదన్ రెడ్డి బుధవారం ఇంటికి వెళ్లి పరామర్శించారు. అంతకుముందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. అదేవిధంగా నర్సాపూర్ మండలానికి చెందిన ఉత్తమ ఉపాధ్యాయులను రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డితో కలిసి శాలూవాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, టిఆర్ఎస్ జిల్లా నాయకులు అశోక్‌గౌడ్,ఎంపిపి ఉపాధ్యక్షులు వెంకట నర్సింగరావు, శివ్వంపేట టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమణగౌడ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు బిక్షపతి పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి పేదలకు కొండంత అండ

**-ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**

**బొంరాస్‌పేట్, సెప్టెంబర్ 14,( ప్రభాతవార్త :**
సీఎం సహాయనిధి నిరుపేదలకు కొండంత అండ అని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.బుధవారం హైదరా బాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో బొంరాస్‌పేట్ మండల పరిధిలోని బురాన్‌పూర్ గ్రామ పరిధిలోని సూర్యనాయక్‌తాండకు చెందిన జ్యోతి భార్త లోక్యనాయక్ కుటుంబానికి2లక్షల 50వేల రూపా యల చెక్కును ఎమ్మెల్యే అందించారు.అనారోగ్యంకు గురై ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న వారికి అయ్యే ఖర్చులను ప్రభు త్వం సీఎం సహాయనిధి ద్వార అందించి పేద కుటుంబాలకు అండ గా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో తాండవాసులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కుర్చీలు అందజేత

**బొంరాస్‌పేట్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**
తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్వర్యంలో బొంరాస్‌పేట్ మండ లం పూర్యానాయక్ తాండ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా కుర్చీలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాలలో చదువుతున్న 20మంది విద్యార్థులకు కుర్చీలను టీవీవీ అధ్వర్యంలో కుర్చీలు,టైలు,బెల్టులను అందజే యడం జరిగిందన్నారు.టీవీవీ అధ్వర్యంలో ఇంతకుముందు తెలంగాణ విద్యావంతుల వేదిక సహకారంతో యూత్‌ఫర్ సేవ అనే సంస్థ నుంచి ఉచితంగా కరోనా మందులు,విద్యార్థులకు బ్యాగులు, వాటర్ బాటిల్స్, నోట్ పుస్తకాలు, పెన్నులు,పెన్సిల్స్‌తోపాటు రైతుకుటుంబాలకు ఆర్థిక సహాయంను అందించడం జరిగిందన్నా రు.పేద విద్యార్థులకు విద్యాభివృద్ధి కోసం సహాయ సహకారం అందిస్తున్నామనిటీవీవీ నాయకులు చంద్రశేఖర్ అన్నా రు.తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా టైలు, బెల్టులు,కుర్చీలను అందించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యా యులు తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులకు రవీందర్ గౌడ్ ప్రత్యేకంగా ధన్యవాదాలుతెలిపారు.ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్,టీవివి రాష్ట్ర మహిళా కార్యదర్శి లక్ష్మి,గౌరారం గోపాల్, వెంకటేష్, శ్రీప్రియ,తదితరులు పాల్గొన్నారు.

## పాలమాకుల గురుకుల పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేత

**శంషాబాద్ సెప్టెంబర్ 14,ప్రభాతవార్త :**
పాలమాకుల గురుకుల పాఠశాల విద్యార్థులకు స్థానిక సర్పంచ్ పంతంగి సుష్మరాజభూపాల్‌గౌడ్ సౌండ్‌సిస్టం మైక్ సెట్‌ను అందజేశారు.సామూహికంగా నిర్వహించే కార్యక్రమాల సందర్భం గా ఆటపాటల పోటీల సందర్భంగా సౌండ్ సిస్టం లేకపోవడంతో విద్యార్థులు ఉపాధ్యాయులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు ఈ విషయం సర్పంచ్ దృష్టికి తీసుకు రాగా తన సొంత డబ్బులతో వాటిని ఖరీదు చేసి విద్యార్థులకు బహుమతిగా అందజేశారు.ఈ సందర్భంగా సుష్మరాజు భూపాల్ గౌడ్ మాట్లాడుతూ...తమ గ్రామంలో గురుకుల పాఠశాలలు ఇంటర్మీడియట్ కాలేజీలు ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.వేలాది మంది విద్యార్థులు ఇక్కడ విద్య అభ్యసిం చడం తమకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు మాజీ ఉప సర్పం చ్ సారా హరిందర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

**చేవెళ్ళ, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :**
సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవంను అధికారికంగా నిర్వహించాలని చేవెళ్ల నియోజకవర్గ బిజెపి యువ మోర్చా కన్వీనర్ అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంను పురస్కరించుకుని భారతీయ జన తా పార్టీ పిలుపు మెరకు బుదవారం చేవెళ్ల మండల కేంద్రంలో చేవెళ్ల నియో జకవర్గ బిజెపి యువ మోర్చా కన్వీనర్ అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి అధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గ బిజెపి యువ మోర్చా కన్వీనర్ అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవంను నిర్వహించేందుకు బిజెపి ఘనంగా ఏర్పాట్లు చేస్తుందన్నారు. ప్రభుత్వం అధికా రికంగా నిర్వహించాలన్నారు.నిజాం పాలన నుండి తెలంగాణ విముక్తి లభించి సెప్టెంబర్ 17కు 75 ఏళ్ళు పూర్తవుతుం దన్నారు. ప్రతిఒక్కరు వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించు కోవాలన్నారు.

## ప్రభుత్వం కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేయాలి : మంత్రి సబితారెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**
స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వపరంగా నిర్వహించే కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గ్రామీణాభివృద్ధి సంస్థ(డీఆర్‌డీఏ), మెప్మా అధికారులను ఆదేశించారు. బుధవారం రంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామీణాభివృద్ధి, మెప్మా అధికారులతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మం త్రి మాట్లాడు తూ.... మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వపరంగా ఆర్థిక ప్రయో జనాలు చేకూర్చే చెక్కుల పంపిణీ వంటి కార్యక్రమాల గురించి తమకు సమా చారం ఉండడం లేదని పలువురు ఎమ్మెల్యేలు మంత్రి దృష్టికి తెచ్చారు. దీనిపై మంత్రి సబితాఇంద్రారెడ్డి స్పందిస్తూ, ఇది సరైన పద్ధతి కాదని అధికారులకు సూచించారు. ప్రజాప్రతినిధులను విధిగా భాగస్వామ్యం చేయాలని, తద్వారా వారు మహిళా సంఘాల కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమాభివృద్ధి కార్యక్ర మాల గురించి వివరిస్తూ మహిళలకు మరింత అవగాహన పెంపొందింపజేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇకనుండి ప్రభుత్వపరంగా చేపట్టే ప్రతి కా ర్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని తప్పనిసరిగా ప్రజాప్రతినిధులకు ముందస్తుగానే తెలియజేయాలని, వారి భాగస్వామ్యం ఉండేలా చూసుకోవాలని హితవు పలికారు. సెప్టెంబర్ 16,17,18 తేదీల్లో వజ్రోత్సవ వేడుకల ప్రారంభో త్సవ కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలం గాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల వేడుకల్లో మహిళా సంఘాల సభ్యులను భాగస్వామ్యం చేస్తూ విజయవంతం చేయాలన్నారు. 16వ తేదిన అన్ని శాసన సభ నియోజకవర్గ కేంద్రాల్లో జాతీయ పతాకాలను ప్రదర్శిస్తూ ర్యాలీనిర్వహించిన మీదట, బహిరంగ సభలో వజ్రోత్సవాల ప్రాధాన్యతను, తెలంగాణ రాష్ట్ర ప్రాముఖ్యత గురించి వక్తలు వివరిస్తారన్నారు. ఈనెల 17వ తేదిన హైద రాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్డు నెం.10లో రెండు ఎకరాల్లో 53 కోట్ల వ్య యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన కొమురం బీమ్ భవనం, సేవా లాల్ బంజారా భవనాలను సీఎం కేసీఆర్ ప్రారంభిస్తారన్నారు. అనంతరం ఎన్టీ ఆర్ స్టేడియంలో బహిరంగ సభలో సందేశం ఇస్తారన్నారు. జిల్లా నుంచి అధిక సంఖ్యలో ఎస్టీలను బస్సులను ద్వారా మండల కేంద్రాల నుంచి తరలించాల న్నారు. సెప్టెంబర్ 18న జిల్లా కేంద్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈసమీక్ష సమావేశంలో శాసనసభ్యులు మం చిరెడ్డి కిషన్‌రెడ్డి, సుదీర్‌రెడ్డి, కాలె యాదయ్య, అంజయ్యయాదవ్, జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, అదనపు కలెక్టర్లు తిరుపతిరావు, ప్రతీక్‌జైన్, పీడీ డీఆర్‌డీఏ ప్రభాకర్, సంబంధిత అధికారులు, పీడీ డీఆర్డీఏ, మెప్మా సిబ్బంది ఉన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్**

**కోట్‌పల్లి, సెప్టెంబరు,14 ప్రభాతవార్త :**
సీఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు వరంలాంటిదని మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్ అన్నారు. బుధవారం నాడు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన లబ్దిదారుడు చాకలి శివయ్యకు. రూ 60,వేలు రూపాయాలు చెక్కును తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి అదేశాల మేరకు అందజేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. నిరుపేద ప్రజలు ఆనారోగ్యరిత ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పోందిన తర్వాత వారికి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వారికి ఆర్థిక చేయూతనివ్వడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుపతాంగెపాండు, లక్కాకుల మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి లాలప్ప, టీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోసిన్, యువజన సంఘం అధ్యక్షులు మంగళి నాగేష్, గడ్డం అనిల్, ఉప్పరి రాములు, భీమయ్య, తదితరులు పాల్గోన్నారు.

## పిల్లలకు నులిపురుగుల మాత్రలు వేయించాలి

**పెద్దేముల్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:**
చిన్న పిల్లల నుంచి 19 సంవత్సరాలలోపు ఉన్న ప్రతిఒక్కరికి తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మాత్రలు వేయించాలని సర్పంచ్ కుర్వ పద్మమ్మ సూచించారు. బుదవారం జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దేముల్ సూపర్‌వైజర్ అరుణ,ఎఎన్ఎం నర్సు బాయి అధ్వర్యంలో విద్యార్థుల చేత గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పద్మమ్మ మాట్లాడుతూ మహిళలు రక్తహీనత నివారణ చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు.అంగన్‌వాడి కేంద్రాల ద్వారా విద్యార్థులకు నులి పురుగుల మాత్రలు పంపిణీ చేసినట్లు సూపర్‌వైజర్ చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేష్, గోపాల్ నాయక్, ఆశావర్కర్లు లక్ష్మి పాల్గొన్నారు.

## తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించాలి: ఎమ్మెల్యే

**షాద్‌నగర్, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త) :**
రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టబోయే జాతీయ వజ్రోత్సవాలను నియో జకవర్గంలో ఘనంగా నిర్వహించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్ని ఏర్పాట్లు స్వయంగా పరిశీలిస్తున్నారు. బుధవారం ఈ మేరకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో నియోజకవర్గ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ... క్యాబినెట్ నిర్ణయాలకు అనుగుణంగా మూడు రోజుల కార్యక్రమాలకు కావాల్సిన ఏర్పాట్లు వెంటనే ప్రారంభించాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరు భాగస్వాములై జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ ఛైర్మన్ ఈట గణేష్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌తాండ్ర విశాల, ఆర్డీఓ రాజేశ్వరి, జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, మున్సి పల్ వైస్ ఛైర్మన్ నటరాజన్, ఎంపీడీఓ వినయ్‌కుమార్, లైబ్రరీ ఛైర్మన్ నరసింహారెడ్డి, తహసీల్దార్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

**షాద్‌నగర్, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ విడిజన్ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సభ్యత్వ కాంపెయిన్ ఏర్పాటు చేసి ప్రముఖ ఉర్దూ విప్లవ కవి తెలంగాణ పోరాట నాయకుడు, మాజీ శాసన సభ్యుడు మఖ్దుమ్ మొహియొద్దీన్ షాహిర్ ఉన్న వాల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ ఛైర్మన్ ఈట గణేష్, జడ్పీటీసీ వెంకట్‌రాంరెడిడ, ఆర్డీఓ రాజేశ్వరీ, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నటరాజన్, ఏవీవీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటరమణ, జేవీపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, ఏవీవీ షాద్‌నగరన డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కురుమయ్య, రజాక్ , కోశాధికారి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.




ఉపాధ్యాయులకు పిఆర్‌టియు సభ్యత్వాలు అందజేస్తున్న దృశ్యం

## పిఆర్‌టియుతోనే సమస్యలు పరిష్కారం

**-సంఘం మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి**

**వర్గల్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):** పిఆర్‌టియుతోనే ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సంఘం మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వర్గల్ ఉన్నత పాఠశాలలో పిఆర్‌టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాటం చేస్తున్న సంఘం పిఆర్‌టియు అన్నారు. ముఖ్యంగా ఉపా ధ్యాయుల బదిలీలు, నోషనల్ ఇంక్రిమెంట్లు, రూ.398వేతన ఉపాధ్యాయ సమస్యలు, సర్వీస్ రూల్స్ క్రమబద్దీకరణ తదితర వాటిపై ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, మహిళా కార్యదర్శి రజని పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రఘునందన్‌రావుని విమర్శించే నైతిక హక్కు టిఆర్ఎస్ నేతలకు లేదు : బిజెపి



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**దుబ్బాక, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా దళిత బంధు ఏర్పాటు చేయాలని మొట్టమొదట దుబ్బాక నియోజవర్గం కేంద్రంలో దీక్ష కార్యక్రమం ఏర్పాటే చేసిన నాయకుడు దుబ్బాక ఎమ్మెల్యే రఘునంధన్ రావు అని, అలాంటి ఎమ్మెల్యేని విమర్శించే నైతిక హక్కు దళిత టిఆర్ఎస్ నాయకులకు లేదని బిజెపి నాయకులన్నారు. బుధవారం దుబ్బాక పట్టణంలో బస్టాండ్‌లో బిజెపి నాయకులు సమావేశంలో మాట్లాడుతూ దళితులను పూర్తిగా మోసం చేస్తుంది టిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. దుబ్బాక నియోజకవర్గం పరిధిలోని ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుకు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపుతున్నారని, అలాంటి నాయకుడిని విమర్శించడం దళిత టిఆర్ఎస్ నాయకులకు సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మద్దెల రోషయ్య, భారతీయ జనతా మజ్దూర్ సెల్ జిల్లా కన్వీనర్ మచ్చ శ్రీనివాస్, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు సుంక ప్రవీణ్, బంద్రి రాజ్, బోయ రాజశేఖర్, రమేష్ రెడ్డి, సప్తగిరి, రవి, శ్రీకాంత్, నరేష్, బాబు, యాదగిరి, రమణా రెడ్డి పాల్గొన్నారు.

## ప్రమాద బీమా చెక్కుల పంపిణీ

**మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్14 ప్రభాతవార్త:** గతంలో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదుతో పాటు కార్యకర్తలకు ప్రమాద భీమా సౌకర్యాన్ని ఏర్పాటు చేసిన విషయం విధితమే అని మెదక్ డీసీసీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. గడిచిన రెండు, మూడు నెలల వ్యవధిలో ప్రమాదవశాత్తు మరణించిన ఆలకుంట సాయిలు, కావేటి బాబు, కంచం వెకంటేష్‌ల కుటుంబ సభ్యులకు బుధవారం గాంధీ భవన్‌లో పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా 2 లక్షల రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటామని, పార్టీకి వారే ముఖ్యమని, వారి కోసం ఏం చేయడానికైనా సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు.

## నులిపురుగుల నివారణ మందుల పంపిణీ

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** నేటి(గురువారం) నుంచి ప్రతి గ్రామంలో నులిపురుగుల నివారణ మందులు పంపిణీ చేయనున్నట్లు వైద్యాధికారి శ్రావణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 19 సంవత్సరాలు ఉన్న పిల్లలందరికి నులిపురుగు నివారణ మందులను అందచేయడం జరుగుతుందని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, ప్రవేటు పాఠశాలలు, కాలేజీలలో చదవే విద్యార్థులకు నులిపురుగు నివారణ మందులను ఇవ్వడం జరుగతుందని తెలిపారు. అలాగే నులిపురుగు నివారణ మందులను వేసుకోవడం ద్వారా జరిగే లాభాల గురించి, నులిపురుగుల వల్ల వచ్చే నష్టాల గురించి వారికి వివరించడం జరుగుతుందని తెలిపారు.

## పోషక ఆహారంతోనే ఆరోగ్యం

**మెదక్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని పాపన్నపేట మండలం ఎల్లాపూర్ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన అన్నప్రాసన కార్యక్రమంలో సర్పంచ్ పాల్గొని చిన్నారులు అన్నప్రాసన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టీచర్లు చిన్నారుల పట్ల మాతృప్రేమను పంచాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ శ్యామల, పంచాయితీ కార్యదర్శి రాధిక, వైద్య సిబ్బంది ప్రసన్న, ఆయ విజయలు పాల్గొన్నారు.

## పేదల చదువులకు వడ్డీలేని రుణం

**రామాయంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** ఇటీవల విడుదలైన ఎంసెట్, నీట్, జేఈఈలలో మంచి ర్యాంకులు సాధించి ఆర్థిక ఇబ్బందులతో చదువులకు దూరం అవుతున్న వారికి ఏపీఆర్ ఫౌండేషన్ చేయూత ఇవ్వనున్నట్లు ఆ సంస్థ చైర్మెన్ అందె ప్రతాపరెడ్డి బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంసెట్, నీట్, జెఈఈలలో మంచి ర్యాంకులు సాధించి కూడా చదువుకు దూరమయ్యే పరిస్థితి ఉన్న వారిక ఏపీఆర్ ఫౌండేషన్ తరుపున వడ్డీలేని రుణాలు ఇస్తామని ఆయన తెలిపారు. నిరుపేద విద్యార్థుల చదువుల కోసం సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు నరేందర్‌రెడ్డి- 9849534258, భాస్కర్ - 9494605693 నంబర్లను సంప్రదించాలన్నారు.

## కొనసాగుతున్న విఆర్ఎల సమ్మె

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** 52 రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైన లేదని వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు గడ్డం మైపాల్ ఆరోపించారు. చిన్నశంకరంపేట మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏలు చేపట్టిన నిరవదిక సమ్మె బుధవారానికి 52వ రోజుకి చేరుకుంది. గడ్డం మైపాల్ మాట్లాడుతూ వీఆర్ఏల జీతాలను పెంచాలని, 55 సంవత్సరాలు పైబడిన వారందరికి వారసత్వపు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో పద్మ,శ్రీశైలం, నరసయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో బిజెపి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**శంషాబాద్ సెప్టెంబర్14,ప్రభాతవార్త :** ఈనెల 17వ తేదిన భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహిస్తున్నందున ప్రజలందరూ పాల్గొనాలని కోరుతూ బిజెపి నాయకులు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.బుధవారం శంషాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ర్యాలీలో మండల మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు. మోటార్ సైకిల్ ర్యాలీని బిజెపి రాష్ట్ర మాజీ కార్యదర్శి డాక్టర్ ప్రేమ్‌రాజ్ రాజేంద్రనగర్ నియోజకవర్గం నాయకుడు బుక్క వేణుగోపాల్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ పదే పదే నినదించినప్పటికి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంఐఎం నాయకులకు భయపడి అధికారికంగా నిర్వహించడం లేదని ఆరోపించారు.తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తర్వాత తగుగున్నమ్మ అంటూ తామే నిర్వహిస్తామని ప్రకటించడం సిగ్గుచేటని అన్నారు.తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయానికి ప్రజల నుండి హర్షం వ్యక్తం అవుతున్నదని డాక్టర్ ప్రేమ్ రాజ్,బొక్క వేణుగోపాల్ తెలిపారు.



నృత్యాలు చేస్తున్న దృశ్యం

## ఆకట్టుకున్న విద్యార్థులు నృత్యాలు

**పటాన్‌చెరువు, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో బుధవారం కళాకృతి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఓపెన్‌మైక్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ కవిత్వం చదువుతూ, సంగీతం, వాద్య పరికరాలను సృజనాత్మకంగా వాయించడం, కథలుచెప్పడం, మైమ్, మి మిక్రీ లాంటి అనేక రకాల ప్రతిభను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా స్టూడెంట్ లైఫ్ డైరెక్టరేట్ సీనియర్ మేనేజర్ సమీర్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలకి తీసేందుకు కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వాహక విద్యార్థి స్నేహిత్ మాట్లాడుతూ ఓపెన్ మైక్ ఎల్లప్పుడు సాంస్కృతికంగా సాధికారత కల్గిస్తుందన్నారు. విద్యార్థులకు సుజయ్, మహీంద్రా, వివయన్, శ్రేయ, ఆదిత్య, సింధు, శ్రీహరిలు తమ వంతు సహకారం అందచేశారు.

## కొత్త షెడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్‌నగర్ పార్కులో విజయదశమి నవరాత్రులను పురస్కరించుకొని శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేయనున్న షెడ్డు నిర్మాణ పనులకు బుధవారం పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, షెడ్డు నిర్మాణదాత సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మిక సంఘం మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**సంగారెడ్డి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** మునిపల్లి మండల కల్లుగీత కార్మిక సంఘాన్ని జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జంగన్న గౌడ్ సమక్షంలో మునిపల్లి మండల కేంద్రంలో మండల మహాసభ జరిపి, నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు పరుశురామ్ గౌడ్ (మన్‌సాన్‌పల్లి), అధ్యక్షులు నాగరాజ్ గౌడ్ (మునిపల్లి), ఉపాధ్యక్షులు ధనరాజ్ గౌడ్ (పిల్లోడి), యాదయ్య గౌడ్ (కవ్వంపల్లి), దత్తు గౌడ్ (చిన్నచెల్మడ), ప్రధాన కార్యదర్శి దేవుని నరేష్ గౌడ్ (మునిపల్లి), సహాయ కార్యదర్శులు శివానంద్ గౌడ్ (తక్కడపల్లి), మాణిక్యం గౌడ్ (పెద్దచెల్మెడ), బేలూరి అశోక్ గౌడ్ (మునిపల్లి), గౌరవ సలహాదారులు వెంకటేశం గౌడ్ (పెద్దచెల్మెడ), ప్రభు గౌడ్ (పిల్లోడి), రాజు గౌడ్ (గార్లపల్లి) కార్యవర్గ సభ్యులు, మల్కాపురం చంద్రయ్య గౌడ్ (మునిపల్లి), శ్రీనివాస్ గౌడ్ (తాటిపల్లి), అంజా గౌడ్ (పోల్కంపల్లి), అంజయ్య గౌడ్ (కవ్వంపల్లి), సంగమేశ్వర్ గౌడ్ (కంకోల్), కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ (ఇబ్రహీంపూర్) వెంకటేశం గౌడ్ (తాటిపల్లి), యాదయ్య గౌడ్ (మేళాసంఘం), చంద్రయ్య గౌడ్ (అంతరాం) సాయిబాబా గౌడ్, (పెద్దచెల్మెడ), కృష్ణ గౌడ్ (మల్లారెడ్డిపేట్), జగన్ గౌడ్ (భూసారెడ్డిపల్లి), నరసింహ గౌడ్ (లింగంపల్లి), వెంకటేశం గౌడ్ (బుధేరా), నరసింహా గౌడ్ (బోడపల్లి), రాజు గౌడ్ (బోడపల్లి), అడివయ్య గౌడ్ (చిన్నచెల్మెడ), రాజు గౌడ్ (చీలపల్లి), రాములు గౌడ్ (బోడపల్లి), బిక్షపతి గౌడ్ (పోల్కపల్లి), నరసింహ గౌడ్ (మన్‌సాన్‌పల్లి) కార్యవర్గం ఏకగ్రీవం ఎన్నుకోబడిందని వారు తెలిపారు.

### శివంపేటలో హిందీ దివస్

**చౌటకూరు, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** మండలంలోని శివపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం హిందీ దివస్ కార్యక్రమాన్ని హిందీ ఉపాధ్యాద్యాయులు వీనాదరి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా ఉపాధ్యాయులు హిందీ ప్రముఖ్యతను విద్యార్థులకు పాటలు, మాటల ద్వార వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ విద్యార్థుల ఇంజనీరింగ్ ఫీజులను ప్రభుత్వమే భరించాలి

### కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్

**తాండూరు, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో బీసీ, ఈబీసీ విద్యార్థులకు సబంధించి పెంచిన ఫీజులను ప్రభుత్వమే భరించాలని బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు, తాండూరు నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఓ ప్రకటనలో రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం పూర్తి ఫీజులను చెల్లిస్తూ... బీసీ విద్యార్థులకు మాత్రం 10వేల ర్యాంకు దాటిన వారికి కేవలం రూ. 35వేలు మాత్రమే చెల్లించడం అన్యాయమని అన్నారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో రాష్ట్రంలోని 81 ఇంజనీరింగ్ కళాశాలల్లో ఫీజులు పెంచారని, మిగిలిన 34 కాలేజీల్లో కూడా ఫీజు పెంచే అవకాశం ఉందని పేర్కొన్నారు. భారీ గా పెంచిన ఇంజనీరింగ్ ఫీజులతో పేద బీసీ విద్యార్థులు చదువు మానేసే పరిస్థితి ఏర్పాడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాలల ఫీజులను రూ.1లక్ష50వేల నుండి రూ.3లక్షల వరకు తీసుకుంటున్నారని, ప్రభుత్వం కేవలం రూ.35వేలు మాత్రమే ఫీజులు చెల్లించడంతో మిగతా ఫీజు విద్యార్థుల తల్లిదండ్రులు కట్టలేక విద్యార్థులు ఇంజనీరింగ్ చదువుకు దూరం కావాల్సి పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులంలో పుట్టడమే పాపమా అనే విధంగా మారిందని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంజనీరింగ్ కళాశాలలో పెంచిన ఫీజులను పూర్తిగా ప్రభుత్వమే భరిం చాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజులలో జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని రాజ్‌కుమార్ తెలిపారు.

### అగ్రశ్రేణి కాన్ఫిడెన్స్ విభాగంలో విద్యార్థులదే అగ్రస్థానం

ఆత్మనిర్భర్ భారత్ కోసం పనిచేస్తున్న అతిపెద్ద స్కూల్ ఎడ్టెక్ కంపెనీ లీడ్ భారతదేశంలో మొదటి విద్యార్థి విశ్వాస సూచికన ప్రారంభించింది. పలు ప్రాంతాలు,నగరాల్లోని పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు విశ్వాస స్థాయిలను అంచనా వేసే అధ్యయనం చేయనన్నామని, ఇందుకు టాటా ఇన్ని ట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ సహకారంతో విద్యార్థుల అవిశ్వాసంపై అనే శక్తిపై సర్వే జరిపినట్టు వివరించారు. భారతదేశం 100 స్కేల్పై 75 కాన్ఫిడెన్స్ స్థాయిలో ఉండగా, 36శాతం మంది వి ద్యార్థులు టాప్-బ్రాకెట్ కాన్ఫిడెన్స్ స్థాయిలను సూచించాలని సంభావిత అవగాహన, క్రిటికల్‌థింకింగ్ కమ్యూనికేషన్, సహకారం, అవకాశాలు, ప్లాట్‌ఫారమ్లకు బహిర్గతం తదితరాలే వారికి పునాదిగా పేర్కొంది.

# సమైక్యత వజ్రోత్సవాలను జయవంతం చేద్దాం

## ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** జాతీయ సమైఖ్యత వజ్రోత్సవాలను జయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ 16వ తారీఖు నుంచి 18వ తేదీ వరకు వజ్రోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. 16న ఎంఆర్‌హెచ్ఎస్ పాఠశాల నుంచి జాతీయ రహదారి గుండా బాగారెడ్డి స్టేడియం వరకు 15వేల మందితో భారీ ర్యాలీని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. 17న ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు. అదే రోజు 1500 మంది ప్రజాప్రతినిధులతో హైద్రాబాద్ ఎన్టీఆర్ స్టేడియంల జరిగే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పాల్గొనే సభకు తరలివెళతామన్నారు. 18న వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. సమావేశంలో జడ్పీ సిఇఓ ఎల్లయ్య, ఆర్‌డిఓ రామేశ్‌బాబు, డిఎస్‌పి వి రఘు, మున్సిపల్ కమీషనర్ డి సుభాష్‌రావు, న్యాల్‌కల్, ముగుడంపల్లి జడ్పీటిసి సభ్యులు బోడ స్వప్న భాస్కర్, అరుణ విజయమోహన్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కిషన్‌పవార్, మాజీ మున్సిపల్ చైర్మన్లు మంకాల్ సుభాష్, అల్లాడి నర్సింలు, మురళీకృష్ణగౌడ్, ముత్యాల చందు, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్, రామకృష్ణారెడ్డి, గుండప్ప, పట్టణ సిఐ తోట భూపతి, రూరల్ సిఐ భరత్‌కుమార్, ఎస్ఐలు, ఎంపిడిఓ, ఎంఇఓ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**సంగారెడ్డి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** మునిపల్లి మండల పరిధిలోని మేళాసంఘం ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలో బుధవారం నాడు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న ఉపాధ్యాయులకు సన్మానం కార్యక్రమం జరిగింది. సెప్టెంబర్ 5, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరము జరుపుకోవడము ఆనవాయితీ, అందులో భాగంగా ఈ సంవత్సరము జిల్లా స్థాయిలో ఉత్తమఉపాధ్యాయ ఉపాధ్యాయుడిగా మేళాసంఘం పాఠశాల నుండి ఫిరంగుల గోపాల్, ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు ఉత్తమ అవార్డును జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. అదే విధంగా ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సిద్దేశ్వర్ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకోవడం జరిగింది. జిల్లా, మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులగా ఎన్నికైన సందర్భంగా ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు దశరథ్, పాఠశాల బృందం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ బృందం పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించడం జరిగింది. మేళాసంగం గ్రామం నుండి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైనందున గ్రామ సర్పంచ్ కొమ్మగళ్ళ శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్లు, గ్రామ వార్డు మెంబర్స్, గ్రామ ప్రజలు కూడా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్ కొమ్మగళ్ల శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.



మేళాసంఘం ప్రభుత్వ పాఠశాలలో ఉత్తము ఉపాధ్యాయులకు సన్మానిస్తున్న దృశ్యం



కార్పోరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## హ్యాండ్లూమ్ చైర్మన్ చింత ప్రభాకర్‌కు సన్మానం

**జహీరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్‌గా నియమితులైన సంగారెడ్డి మాజీ శాసన సభ్యులు, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్‌ను టిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. బుధవారం జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఆధ్వర్యంలో సీడిసి చైర్మన్ ఉమాకాంత్‌పాటిల్, కోహిర్ మండల అధ్యక్షులు నర్సింలు, పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్లు గుండప్ప, రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపిపి అధ్యక్షులు విజయ్‌కుమార్, ఎంపిటిసి సభ్యులు విజేందర్‌రెడ్డి, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, వెంకటేశం, రాజుస్వామి, డాక్టర్ చంద్రశేఖర్, నర్సన్న పాటిల్, ఇజ్రాయిల్ బాబి, ముర్తుజా తదితరులు పాల్గొన్నారు.

## షాట్ సర్క్యూట్‌తో ఎన్నికల సామాగ్రి దగ్ధం

**జహీరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భద్రపర్చిన ఎన్నికల సమాగ్రి షాట్ సర్క్యూట్‌తో కాలిపోయిన సంఘటన బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఎన్నికలకు సంబంధించిన బాక్కులు, కాటన్ బాక్సులు, ఇతర సామాగ్రి పూర్తిగా కాలిబూడిదయ్యాయి. కళాశాలలో విద్యుత్ వైర్లు సక్రమంగా లేకపోవడంతో బయట నుంచి సామాగ్రి భద్రపర్చిన గదికి విద్యుత్ సరఫరా చేసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న అగ్నిమాపక అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఆర్‌డిఓ రమేశ్‌బాబు, తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, పోలీసు అధికారులు కాలిపోయిన గదిని పరిశీలించారు.

## రెసిడెన్షియల్ పాఠశాల తనిఖీ



రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేస్తున్న హన్మంత్‌రావు

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** కొండాపూర్ మండలంలోని గిర్మాపూర్ గ్రామంలోని ఎస్‌సి బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను బుధవారం జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి హన్మంత్‌రావు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్బంగా న్యాయమూర్తి హన్మంత్‌రావు మాట్లాడుతూ పాఠశాలలోని వంటశాల, డైనింగ్ రూం, మూత్రశాలలు, మరుగుదొడ్ల శుభ్రంగా లేవని పాఠశాల ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను ఆర్జించాలని సూచించారు. పెద్దల పట్ల మర్యాదగా ఉండాలని పేర్కొన్నారు. పాఠశాలలో చిన్నారులతో కలిసి న్యాయమూర్తి సహపంక్తి భోజనం చేశారు. భోజనం నాణ్యతగా లేదని వాపోయారు. న్యాయమూర్తితో పాటు కోర్టు సిబ్బంది ఉన్నారు.

## పాఠశాల పక్కన చెరువును తలిపించేలా మురికి నీరు

**అల్లాదుర్గం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అల్లాదుర్గం లోని జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాల గోడ ప్రక్కన చెరువును తలిపించేలా మురికి నీరు నిలవడంతో పూర్తిగా నీళ్లల్లో తడిసి పాఠశాల కూలిపోయే ప్రమాదం ఉందని అల్లాదుర్గం అసెంబ్లీ సాధన సమితి అధ్యక్షులు బ్రహ్మం ఆరోపించారు. బుధవారం నాడు పాఠశాలకు వెళ్లి పరిశీలించినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా పాఠశాల పరిసర ప్రాంతాలలో అపరిశుభ్రత, పందుల స్వైరవిహారం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. పాఠశాల గోడ ప్రక్కన దుర్గంధమైన వాసన పాఠశాలలోని విద్యార్థులకు రావడంతో విద్యార్థులు అనారోగ్యనికి పాలయ్యే విధంగా తలపించేల ఉంది. సంబంధిత విద్యశాఖ ఉన్నత అధికారులు, గ్రామపంచాయతీ సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులు స్పందించి ఇట్టి సమస్యను వెంటనే పరిష్కరించి, విద్యార్థులకు సౌకర్యం కల్పించాలని బ్రహ్మం కోరారు. అలాగే పాఠశాల ప్రక్కన నిండిన మురికినీరును వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతే కాకుండా ఈ పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం సుమారు 25 లక్షల మంజూరు చేసినప్పటి ఇప్పటివరకు కూడా పనులు ప్రారంభించకపోవడం చాలా బాదకరమైన విషయమన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పాఠశాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ సాధన సమితి అధ్యక్షులు బ్రహ్మం కోరారు.



పాఠశాల ప్రక్కన మురికినీటి దృశ్యం

## మత రాజ్యాలతో ప్రజలకు ఒరిగేది శూన్యం

### -సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు రాజయ్య

**పటాన్‌చెరువు, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** మత రాజ్యాలలో ప్రజలకు ఒరిగేది శూన్యమని, అంతర్‌యుద్దాలు, ఉగ్రవాదం, పేదరికమే మిగులుతుందని సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు కే రాజయ్య సూచించారు. బుధవారం పట్టణంలోని శ్రామికభవన్‌లో సిఐటియు కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించగా రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సాయుధ తెలంగాణ రైతాంగ పోరాటానికి కమ్యూనిస్టులు వారసులన్నారు. రైతాంగా పోరాటానికి భారతీయ జనతా పార్టీ పాల్గొనలేదని గుర్తు చేశారు. ప్రతి విషయంలో తామే అన్నట్లుగా బిజెపి నాయకులు ప్రవర్తించడం సరికాదని హితువు పలికారు. నాడు ఆర్ఎస్ఎస్, జన సంఘ్ నాయకులు నైజాం రజాకార్లకు అనుకూలంగా ప్రవర్తించాలని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు మల్లేశ్, సుధాకర్, నాగప్రసాద్, శ్రీనివాస్, శ్యాము, లఖాన్, శంకర్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

ఫోటోరైటప్: ఎస్ఆర్‌డి 5: ప్రజాగోస బిజెపి భరోసా బైక్ ర్యాలీ యాత్ర ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు

## షాడో సీఎంను జైల్లో పెట్టే రోజులు దగ్గరపడ్డాయి

### సంగారెడ్డి బిజెపి పార్టీ శ్రేణులు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** ప్రజాగోస... బిజెపి భరోసా బైక్ ర్యాలీ యాత్ర నేటితో ముగింపు కార్యక్రమాన్నికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు భరోసా ప్రముఖ్ పాల్గొని విజయవంతంగా కొనసాగిన ర్యాలీలో వారు మాట్లాడుతూ సంగారెడ్డిని దత్తతగా తీసుకొని రాష్ట్రంలోని ఒక మోడల్ అభివృద్ధిగా చేస్తానన్నారు. కనీసం మున్సిపాలిటీలో చెత్త సేకరణను డంప్యాడ్ చేయలేని స్థితిలో ఉందని, మంత్రి హరీష్ రావు సిగ్గుపడాలని అన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ముఖ్యమంత్రి కూతురు కవిత హస్తముందని త్వరలోనే జైలుకు పోవడం ఖాయమని అన్నారు. మోడల్ తెలంగాణ కాదు అప్పుల తెలంగాణ చేస్తారని ఆయన అన్నారు. మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ బిజెపి చేరికల కమిటీ శాసనసభ్యులు ఈటెల రాజేందర్‌ను కలవడంతో ముఖ్యమంత్రికి వణుకు పుట్టి కార్పోరేషన్ పదవి కట్టబెట్టడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసి అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేకూరుస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ రాజేశ్వరావు దేశ్‌పాండే, విష్ణువర్ధన్‌రెడ్డి, కొండాపురం జగన్, దయాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ రాజు గౌడ్, నరసింహారెడ్డి, మందుల నాగరాజు, పట్టణ అధ్యక్షులు రవిశంకర్, వాసు, పవన్, సురేందర్, యశ్వంత్, డాక్టర్ అరుణ, ఐశ్వర్యారెడ్డి, స్వర్ణలత, మీనా, లక్ష్మి లతోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సస్పెన్షన్ వేటును ఎత్తేయాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**జిన్నారం, సెప్టెంబరు14, ప్రభాతవార్త:** మండలంలోని మాదారం గ్రామ అంగన్‌వాడి టీచర్ల సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం సీఐటియు నాయకులతో కలిసి అంగన్‌వాడి టీచర్లు డిమాండ్ చేశారు. బుధవారం తహసీల్దార్‌కు సీఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు, అంగన్‌వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి మంగల ఆధ్వర్యంలో రెవిన్యూ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతి పత్రం అందించిన సందర్బంగా మాట్లాడుతూ అంగన్‌వాడి టీచర్లకు ఎలాంటి మెమోలు జారీ చేయకుండా బిఎల్ఓ విధుల్లో నిర్లక్ష్యం వహించారంటూ ఎలా సస్పెన్షన్ చేస్తారని ప్రశ్నించారు. తహసీల్దార్‌కు పంచాయితీ కార్యదర్శి సమాచారం ఇవ్వలేదని వాపోయారు. సస్పెన్షన్ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకుపోతామన్నారు. తహసీల్దార్ సస్పెన్షన్‌ను ఎత్తేస్తామని చేసిన హామి మేరకు ధర్నాను విరమించామని వారు వివరించారు. కార్యక్రమంలో నాగలక్ష్మి, బాలమణి, నీరజ, జయమాల, శమంత, రాధిక, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ముప్పారంలో సిసి కెమెరాలు నిరుపయోగం

**అల్లాదుర్గం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** ప్రభుత్వనిధులు దుర్వినియోగం, వేల రూపాయాలతో ఏర్పాటు చేసిన నిఘా నేత్రాల వినియోగంలో నిరుపయోగంగా ఉంది. బాగుచేయించడంలో అధికారులు వెనుకంజ వేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే దీనికి నిదర్శనం. ఒక్క సిసి కెమెర వందమంది పోలీసులతో సమానం. నేరాల అదుపులో సిసి కెమెరాల పాత్ర ఇంతా అంతా కాదు... ఇక్కడ ఏలాంటి నేరం జరిగిన నిందితులను క్షణాల్లో కనిపెట్టు అతికీలమైన భాద్యత కేవలం ఒక్క నిఘానేత్రాలైన సిసి కెమెరాలు వహిస్తాయి. ఇంతటి ప్రధాన్యతను కలిగిన నిఘానేత్రాలు అల్లాదుర్గం మండలంలోని ముప్పారంలో అమర్చిన సిసి కెమెరాల వినియోగం లేకపోవడం గమనార్హం.. వేల రూపాయల ప్రభుత్వ ధనం దర్వినియోగం అవుతున్నట్లు ప్రజలు బావి స్తున్నారు. ముప్పారం గ్రామపంచాయతీలో ఉన్న సిసి కెమెరాలు ఏ ఒక్క సిసి కెమెర పనిచేయడం లేదు. ఈ సిసి కెమెరాలు పనిచేయక నాలుగు నెలలు గడుస్తున్నప్పటికి మండల అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే ప్రధాన కారణమని అంటున్నారు. వీటిని తిరిగి బాగు చేయించడంలో అధికారులు తమ నిర్లక్ష్యన్ని వహిస్తున్నారని స్థానికులు ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని కెమెరాలు నెలవంక చూస్తుండగా, మరికొన్ని కెమెరాలు కిందికి వేలాడుతున్నాయి. గామంలో ఉన్నాయనే తప్ప వాటి వినియోగం మాత్రం శూన్యమన్నారు. సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకొని సిసి కెమెరాలకు మరమ్మత్తు చేయించి, వినియోగంలో తీసుకురావాలని కోరుతున్నారు.



పనిచేయని సిసి కెమెరాలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## తెలంగాణ ఖ్యాతిని చాటేలా వజ్రోత్సవాలు

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరువు, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ ఖ్యాతిని చాటిచెప్పేలా జాతీయ సమైఖ్యత వజ్రోత్సవాలను నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సనానహక సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. ఈ నెల 16,17, 18వ తారీఖులలో నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించే వజ్రోత్సవాల్లో పార్టీలకు, కులాలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 16న ఉదయం 10గంటలకు పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ నుంచి మైత్రి మైదానం వరకు 15వేల మందితో జాతీయ పతాకాలను చేతపట్టుకుని భారీ ర్యాలీ నిర్వహిస్తామన్నారు.

### సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**పటాన్‌చెరువు, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన 172 మందికి 65లక్షల 71వేల రూపాయల విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేశారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, నియోజకవర్గంలోని ఆయా మండలాల, గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

### ఆందోళన వద్దు-జాగ్రత్తలు పాటించండి

**నాగల్‌గిద్ద, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** మండలంలోని మోర్గి, షాపూర్ గ్రామంలో రైతులు సాగు చేస్తున్న పంటలను ఏఇఓ నగేష్ బుధవారం పరిశీలించారు. పంటలకు సోకిన తెగుళ్లతో పరేషాన్ కావద్దని, నివారణకు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆయా గ్రామాల్లో పత్తి పంట ఎండిపోయే స్థితిలోఉండటంను గమనించిన ఏఇఓ పంట ఎదుగుదలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు పలు సూచనలు చేశారు.

## డిపాజిట్ చేయండి-అధిక వడ్డీలు పొందండి

### -ఝరాసంగం బ్రాంచి మేనేజర్ వెంకటేశం

**సంగారెడ్డి, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** డీసీసీబి బ్యాంక్ వజ్రోత్సవాలను పురష్కరించుకుని స్పెషల్ డిపాజిట్ స్కీంలో పొదుపు చేసుకుంటే అధిక వడ్డీలు పొందుతారని ఝరాసంగం బ్రాంచి మేనేజర్ కే వెంకటేశం అన్నారు. బుధవారం మేనేజర్ వెంకటేశం మాట్లాడుతూ అక్టోబరు 11వ తారీఖులోపు తమ బ్యాంక్‌లో డిపాజిట్ చేసుకుంటే డిపాజిట్‌లపై 7శాతం వడ్డీని అందించడం జరుగుతుందన్నారు. 333 రోజుల డిపాజిట్‌పై 7శాతం, సీనియర్ సిటీజన్‌లకు 7.5, బ్యాంక్ సిబ్బందికి 8 శాతం వడ్డీని డిసిసిబి బ్యాంక్ చెల్లిస్తుందన్నారు. తమ బ్యాంక్ ద్వార మహిళా సంఘాలకు, దీర్ఘకాలిక, స్వల్ప కాలిక రుణాలతో పాటువ్యాపార, బంగారపై, గృహరుణాలను తక్కువ వడ్డీతో రుణాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఏల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే



ఎల్ఓసీ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ మండల పరిధిలోని మాధ్వార్ తండా పంచాయతీకి చెందిన తుకారాంనాకయక్ కుమారుడు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ.1.50 లక్షలు ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా కుటుంబ సభ్యు లకు అందజేశారు. ఎమ్మెల్యే వెంట నారాయణఖేడ్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్‌చారి, మాజీ ఎంపీటీసీ ముజమ్మిల్, యూసుఫ్‌లు ఉన్నారు.

## మనూర్‌లో సామూహిక సీమంతం

**మనూర్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్‌లో బుధవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ పీడి పద్మావతి, ఎంపిపి అధ్యక్షురాలు కొంగరి జయశ్రీ మోహన్‌రెడ్డిలు మాట్లాడుతూ గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. విధిగా పౌష్టిక ఆహారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ దేవకృప, జమున తదితరులు పాల్గొన్నారు.

## భూచట్టాలను కాలరాస్తున్న ప్రభుత్వం

**యాచారం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** నాలుగు తరాల నుండి సాగు చేస్తున్న రక్షిత కౌలుదారులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండల పరిధిలోని సింగారం గ్రామ రైతులు చేపట్టిన రిలే నిర హార దీక్ష బుధవారం మూడవ రోజు కొనసాగింది. మూడవ రోజు దీక్షలో కుర్మిద్ద గ్రామానికి చెందిన రైతులు రిలే నిరహార దీక్షలో కూర్చున్నారు. ఈ దీక్షలను తెలం గాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి. అంజయ్య ప్రారంభించి మాట్లాడుతూ దున్నేవాడికి భూమి కావాలని, వెట్టి చాకిరీ నశించాలని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ద్వారా వచ్చిన భూచట్టాలను ప్రభుత్వం కాలరాస్తుం దన్నారు. సింగారం, కుర్మిద్ద, తాటిపర్తి, నందివనపర్తి గ్రామాలకు చెందిన రక్షిత కౌలుదారులు 1400 ఎకరాల భూమిని నాలుగు తరాల నుండి సాగు చేస్తున్న రక్షిత కౌలుదారులకు పట్టాలు ఇవ్వకుండా భూ యజమానులు రైతులకు తీవ్ర అన్యాయం చేశారనా న్నరు. 1950లో 37ఎ సర్టిఫికెట్ ఇచ్చారని, వెంటనే 38 ఈ సర్టిఫికెట్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు కేతావు నాయక్, భూసాధన కమిటీ సమన్వయ సమితి కార్యదర్శి జోగు రాములు, ఉపసర్పంచ్ దండే నర్సింహ, అశోక్, శేఖర్, సంజీవ, కృష్ణ, మహేష్, పద్మమ్మ, మల్లేష్, నర్సింహ, శ్రీనివాస్, మల్లేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

### ఐసో ప్రొఫైల్ ఆల్కహాల్ వాడకానికి ఐపీ సర్టిఫికెట్ తప్పనిసరి

చౌకగా దిగుమతి చేసుకున్న ఐపీఏ,యూవీ పరీక్ష, అసంతృప్తి హైడ్రోకార్బన్‌ల గుర్తింపు వేగంగా కర్బనీకరించదగిన పదార్థం వంటి ఫార్మాకోపియా ప్రమాణాల్లో పొందుపరచబడిన వివిధ క్లిష్టమైన పరామీటర్లు అందుకోవడంలో విఫలమైందని భారత ఐపీఏ తయారీదారులు ఆరోపించారు. అటు వంటి సబ్‌స్టాండర్డ్ నాన్ ఫార్మా గ్రేడ్ ఐపీఏ ఉపయోగం మిలియన్ల మంది భారతీయ వినియో గదారులను తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలకు గురిచేసే ఔషధ నాణ్యతను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు.